# ఏజెన్సీ గ్రామాల్లో సెల్ఫోన్ సౌకర్యాలు మెరుగు పర్చాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): ఏజెన్సీ గ్రామాల్లో సెల్ఫోన్ సౌకర్యాలు మెరుగు పర్చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్లో ఎస్పీ గౌస్ ఆలం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి బిఎస్ఎన్ఎల్ , ఎయిర్ టెల్,
జియో నెట్వర్క్ జిల్లా ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ఏజెన్సీ గ్రామాలలో సెల్ఫోన్ నెట్వర్క్ సరిగా రావడం లేదని నెట్వర్క్ సౌకర్యాలు మెరుగు పర్చాలని అన్నారు. ఎలక్షన్ సమయంలో ఎటువంటి సిగ్నలను అంతరాయం కలగకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బిఎస్ఎన్ఎల్ జియో ఎయిర్టెల్ అధికారుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ డి.ఓ సత్యపాల్ రెడ్డి, ములుగు తాహాసిల్దార్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటున్న గాంధీ చిత్రం



ములుగు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా జిల్లాలోని శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారం, తిరుమల కళమందిర్, ములుగులో గాంధీ సినిమా ప్రదర్శన సోమవారం ప్రారంభమైందనీ డి. ఈ .ఓ పానినీ తెలిపారు. సోమవారం థియేటర్ లలో ప్రదర్శించిన గాంధీ చిత్ర ప్రదర్శనకు విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 8 గంటలకే సంబంధిత ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్ తో థియేటర్లకు విచ్చేసి అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జాతిపిత మహాత్మా గాంధీ గారికి జై అనే నినాదాలతో విద్యార్థిని విద్యార్థులు గాంధీ చిత్రాన్ని వీక్షించారు. జిల్లాలో ఉన్న విద్యార్థులకు థియేటర్లలో గాంధీ సినిమా చూపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని, జిల్లాలోని శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారం, తిరుమల కళమందిర్, ములుగులో సినిమా ప్రదర్శన ప్రారంభమైందనీ, 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని, 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శిస్తారనీ అన్నారు.
ఈ రోజు తిరుమల కళమందిర్, ములుగులో 256 మంది విద్యార్థులకు, శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారంలో
230 మంది విద్యార్థులు గాంధీ సినిమా వీక్షించారు. విద్యార్థులను థియేటర్ ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజలు శ్రీ వేంకటేశ్వర టాకీస్, ఏటూరు నాగారం, తిరుమల కళమందిర్, ములుగులో ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని ఆయన అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్



ములుగు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ డి.వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.
ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు.
ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (32) దరఖాస్తులు రాగా, అందులో (8) రెవెన్యూ, (2) దళిత బందు, (2) బిసి బందు, (5) ఆర్ ఓ ఎఫ్ ఆర్, (15) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, చీఫ్ ప్లానింగ్ అధికారిప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తూల రవి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి విదానంకై చట్టం చేయాలి




హన్మకొండ, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): భారతదేశంలో ఉన్న నిరుద్యోగాన్ని పరిష్కరించడం కోసం జాతీయ ఉపాధి విధానంపై చట్టం చేయాలని దేశ్ కి బాత్ ఫౌండేషన్ సర్కిల్ కోఆర్డినేటర్ రాజేంద్ర శర్మ, సెంట్రల్ ఆర్గనైజర్ సుబ్రీనా ముస్తాక్, సెంట్రల్ ఆర్గనైజర్ అమద్ హసన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హెూటల్లో దేశ్ కీ బాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కోఆర్డినేటర్ శిరుప కిరణ్ గుప్తా ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు ప్రసంగించారు.
దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ ఏ ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు సరైన ఉపాధి చూపించడంలో విఫలం చెందుతున్నారని, దానికోసం దేశ్ కి బాత్ ఫౌండేషన్ జాతీయ ఉపాధి విధానం చట్టం తీసుకురావడం కోసం దేశవ్యాప్తంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం కృషి చేస్తుందని, దేశం త్వరగా అభివృద్ధి చెందడానికి కావలసిన సహజ సంపద, భూమి, ఖనిజాలు, వనరులు, సృజనాత్మకత, సామర్థ్యాలు అన్నీ ఉన్న, వాటిని మాత్రం ఉపయోగించడం లేదని, 35 శాతం మంది పనిచేసే వయసులో ఉండి పని చేయడానికి మేము సిద్ధం అంటున్న వారికి ఉపాధి కల్పించలేక పోతుందని, వ్యవసాయము పారిశ్రామిక సేవా రంగాలలో కావలసిన నైపుణ్యత శాతం ఎక్కువగా ఉన్న ప్రభుత్వం
.వాటిని సరిగా వాడ లేకుండా పోతుందని, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. నిరుద్యోగతను రూపుమాపడం కోసం మినీ టెక్నాలజీ, కనీస క్రెడిట్ మద్దతు, మైండ్సెట్ మరియు స్కిల్ ట్రైనింగ్, మినీ మార్కెట్, బహుళజాతి, అంతర్ మరియు అంతర్ రాష్ట్రాల సరాపర గొలుసు, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలలో తయారీ, కనీస ఆర్థిక మద్దతు మరియు ఉద్యోగ భద్రత, కార్మికులకు గౌరవమైన వేతనం పంటకు గిట్టుబాటు ధరను కల్పించడం ఆధునిక మరియు సాంప్రదాయ సేవలను వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, సూర్య కిరణ్, జయశ్రీ ,వేణుగోపాల్ నూతన్, రవికాంత్ కరీం, రాజేష్ లు పాల్గొన్నారు.
దేశ్ కీ బాత్ తెలంగాణ కోఆర్డినేటర్ గా శిరుప కిరణ్ గుప్తా నియామకం హనుమకొండ కి చెందిన శిరుప కిరణ్ గుప్తాను దేశ్ కీ బాత్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు సర్కిల్ కోఆర్డినేటర్ రాజేంద్ర శర్మ తెలిపారు. జాతీయ యువజన ఉపాధి చట్టాన్ని చేయడం కోసం రాష్ట్రంలో అనేక చోట్ల సదస్సులు కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.

# కేయు ఇంజనీరింగ్ కళాశాలలో 12 మంది సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్

హన్మకొండ కేయు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహ సంయక్త సంచాలకుల పిర్యాదు మేరకు, కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) బి టెక్ (ఈఈఈ) చివరి సంవత్సరం చదువుతున్న 12 మంది విద్యార్థులును కళాశాల నుంచి, హాస్టల్ నుంచి సస్పెండ్ చేస్తూ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ ఆచార్య పి మల్లారెడ్డి, విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులు ఆచార్య వై వెంకయ్య, అదనపు వసతి గృహ సంచాలకులు డాక్టర్ సుచరిత పాల్ ఉత్తర్వులు జారి చేసారు. ఆగష్టు 13వ తేది (ఆదివారం) రాత్రి ఈ 12 మంది విద్యార్థులు బర్త్ డే పార్టీ జరుపుకుంటూ హాస్టల్ లో మంచాలు, గోళ్లలు డామేజ్ చేయటం తో వసతి గృహ సంచాలకులు సూచనా మేరకు ప్రిన్సిపాల్ ఆచార్య పి మల్లారెడ్డి ఉత్తర్వులు జారి చేసారు. ఇకా ముందు కళాశాలలో, వసతి గృహాలలో ఎటువంటి అనుచిత ప్రవర్తనను సహించేది లేదు అని అధికారులు పేర్కొన్నారు.

## కేయు మైక్రో బయాలజీ విభాగ నూతన అధిపతిగా డాక్టర్ పి వెంకటయ్య



హన్మకొండ కేయు, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ మైక్రో బయాలజీ విభాగ నూతన అధిపతి డాక్టర్ పి వెంకటయ్య నియామకం అయ్యారు. ప్రస్తుత విభాగ అధిపతి డాక్టర్ శ్రీనివాస్ ముంజుం నుంచి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

# పరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ప్రజలకు శాశ్వత పరిష్కార పునరావాసం కల్పించాలి**
**- ప్రతి కుటుంబానికి గృహలక్ష్మి వర్తింపజేయాలి**
**- మృతుల కుటుంబాలకు**
**20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి**
**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్**





ఏటూరునాగారం, ఆగస్టు 14 (తీన్మార్ న్యూస్): గత కొన్ని రోజుల క్రితం ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలో అతి భారి వర్షాలు కురవడం మూలంగా జంపన్న వాగు పొంగిపొర్లి కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలను పూర్తిగా జలమయం చేసిందని, ఈ జలమయంలో కొండాయి గ్రామానికి చెందిన 8 మంది వరదలో కొట్టుకుపొయి ప్రాణాలను విడిచారన్నారు. కేంద్ర విపత్తుల బృంద సభ్యులు క్షేత్ర స్థాయిలో ముంపు గ్రామాల పర్యటనకు వచ్చినపుడు అధికారులు తూతూ మంత్రంగా ముంపు గ్రామాల బాధితులకు కేవలం 10 వేల చొప్పున అందించి చేతులు దులుపుకున్నారని అన్నారు. నాటి నుండి నేటి వరకు పట్టించుకున్న నాధుడు లేడన్నారు.
ప్రతి రోజు ముంపు బాధితులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉద్యోగస్తులు, యువజన సంఘాలు, ప్రయివేటు దాతల సహాయంతో వారికి నిత్యావసర వస్తువులు అందుతున్నాయన్నారు. వాగులో ఉన్న బోటు తీయడం మూలంగా ప్రజలు వాగు దాటడానికి నరకయాతన పడుతున్నారని అన్నారు. గ్రామాలు నిటిలో మునిగి గొడ్డు, గోద, ఇండ్లు, బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు, డబ్బులు, వంట సామాగ్రి వరదలో కొట్టుకుపోయాయన్నారు. ఇండ్లు కొల్పోయిన కుటుంబాలకు గృహలక్ష్మి పథకం కింద గృహాలను మంజూరు చేయాలని, ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు 20 లక్షల చొప్పున అందించాలని, కొండాయి,
మల్యాల గ్రామ ప్రజలకు ఇతరచోట శాశ్వత పరిష్కార పునరావాసం కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున ముంపు గ్రామాల బాధిత కుటుంబాలను సందర్శించి, ప్రస్తుత పరస్థితులపై అద్యయనం చేశారు.
ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ మూడు గ్రామాల మద్యలో ఉన్న బ్రిడ్జ్ నాసిరకం పనులు చేయడం మూలంగా కేవలం 5 యేండ్లకే పూర్తిగా ద్వంసం అయి కొట్టుకుపోయిందని, దిని మూలంగా కొండాయి, మల్యాల ప్రజలకు ఇంక రెండు, మూడు సంవత్సరాల పాటు రాకపోకలకు ఇబ్బందులు తప్పవన్నారు. ఇప్పటికీ గ్రామాలలో కరెంటు, మంచినీరు, పారిశుధ్యం కరువైందన్నారు. పూర్తిగా రోడ్డు మార్గాలు దెబ్బతిన్నయన్నారు. ముంపు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్యాన్ని అందించాలన్నారు. రైతుల బోరు మోటర్స్,కరెంట్ లైన్స్ పాడై, బావుల్లో వరద బురదను చెర్చి కూరుకు పోయాయన్నారు.
పంట పోలాలలో పేరుకు పోయిన ఇసుక మెటలను తీసివేసి, పశు, పంటనష్టంపై సర్వే చేసి రెవెన్యూ అధికారులు రైతులకు అండగా ఉండాలన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు గంపల శివ, నరేష్, కిరణ్, రాజు, సులోచన, రాధ, మరియ లచ్చమ్మ,వినోద ముంపు కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో ఈ నెల 25, 26 న బొడ్రాయి ప్రతిష్టాపన



మఖ్తల్, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి బొడ్రాయి ప్రతిష్టాపన ఈ నెల 25, 26 తేదీలలో నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. సోమవారం పట్టణంలోని బ్రాహ్మణ వాడిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుర ప్రముఖులు, ప్రజలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నలుమూలలా నాలుగు చోట్ల.పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, చక్కెర ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, డొంగుల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, కర్ని రోడ్ లోని బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద నాలుగు చోట్ల బొడ్రాయి ప్రతిష్టాపన చేపట్టాలని నిర్ణయించారు. 25, 26 తేదీల్లో జరగనున్న బొడ్రాయి ప్రతిష్టాపన కు ఇంటి ఆడపడుచులు తప్పక హాజరు కావాలని సూచించారు. ప్రతిష్టాపన కార్యక్రమా నీ ప్రతి ఇంటింటి సభ్యులు తమ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు బాల్చేడ్ మల్లికార్జున్, నాయకులు వాకిటి శ్రీహరి, సభ్యులు రాజుల ఆశిరెడ్డి, చంద్రకాంత్ గౌడ్, కావలి వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, జుట్ల శంకర్, చిన్న హనుమంతు, సత్యనారాయణ గౌడ్, మామిళ్ళ కిష్టప్ప, వాకిటి శ్యామ్, బాయికాటి రాజశేఖర్ రెడ్డి, నీలప్ప, అంజయ్య ఆచారి, సరాయి హనుమంతు, కౌన్సిలర్లు, అర్చకులు
శ్యాం సుందర్ జోషి, రాఘవేంద్రాచార్య, గోవింద్ రావు, విద్యా సాగర్, వంశీ క్రిష్ణ జోషి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ నిర్మాణం కు నిధులు మంజూరు చేసిన కేసీఆర్,ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలభిషేకం



దేవరకొండ, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): మైనంపల్లి, మర్రిచెట్టుతండా గ్రామానికి చెక్ డ్యామ్ నిర్మాణంకు నిధులు మంజూరు చేయడం పై సీఎం కెసిఆర్ దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ చిత్ర పటానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం దేవరకొండ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ.మా మైనంపల్లి, మర్రిచెట్టు తండా గ్రామానికి 5 .కోట్ల తో చెక్ డ్యామ్ మంజూరు కావడం ఒక గొప్ప అదృష్టం గా భావిస్తున్నాం, ఇక్కడ చెక్ డ్యామ్ పూర్తి అయితే కొన్ని వందల ఎకరాల సాగులోకి వస్తుంది, భూగర్భ జలాలు పెరిగి రైతుల పంటలు చేసుకోవడానికి ఎంతో వీలుగా ఉంటుందని వారు అన్నారు. అదేవిధంగా ఇక్కడి ప్రాంత ప్రజలు రైతులు,ప్రజా ప్రతినిధులు, ఈ చెక్ డ్యామ్ కి 5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ఇంకా మా బతుకులు మారుతాయి అని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ దేవరకొండ ప్రాంతానికి గిరిజన బతుకులను మార్చిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని మళ్ళీ అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించికొని మంత్రి గా చూడాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నాము అని స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ కోరారు. అదేవిదంగా మళ్ళీ అధికారం లోకి తెలంగాణ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ రే ముఖ్యమంత్రి అవుతారని వారు సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు, కో అప్షన్ సభ్యులు, బిచ్య, పాండు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతులు సక్కు, సేవ, చౌక్యా, శివ, జైపాల్, బిక్కు, లక్ష్మ, చందా, తదితరులు పాల్గొన్నారు. ఖ

# మట్టి కలిసిన నీటిని తాగేదేలా..

**- స్నానం చేస్తే దురద..**
**- మిషన్ భగిరథ నీళ్ళు నీళ్ళేనా..?**
**- శుద్ధి చేసిన నీటిని అందించాలని ప్రజల వేడుకోలు..**



కూసుమంచి, ఆగస్ట్ 14(తీన్మార్ న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నీటి కష్టాలు తొలగిపోయాయి మీ ఇంటికి ముందే మిషన్ భగిరద నీళ్ళు వస్తున్నాయి అంటే తెలంగాణ రాష్ట్రంలో మారు మూల గ్రామ ప్రజలు కూడా సంతోష పడ్డారు.
కానీ వాస్తవికంగా అందుకు విరుద్ధంగా తాగు నీటి సమస్య గ్రామాల్లో తాండవిస్తుంది. మారు మూల గ్రామాలకు మంచినీటిని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి మిషన్ భగీరథ పథకం లక్ష్యం చేరినట్టు కనిపించడం లేదు.
త్రాగు నీటి కష్టాలు పల్లెలో ఇంకా అలాగే ఉంది. ప్రస్తుతం మిషన్ భగిరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు కనీస అవసరాలకు కూడా వాడుకునేలా లేవు. పాలేరు రిజర్వాయర్ నుండి కూసుమంచి మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా అవుతున్నాయి. వచ్చే నీటిలో మట్టి కలిసిపోయి నీరు ఎర్రగా కనిపిస్తున్నాయి.
ఆ నీటితో స్నానం చేస్తే చర్మం మీద దురదలు, దద్దుర్లు వస్తున్నాయని ప్రజలు చెపుతున్నారు. నోటిలో పోసుకోవాలంటేనే ప్రాణం పోతుంది అంటున్నారు.
ఆ నీరు పానకం నీరులా ఉందని, మట్టి వాసన వస్తున్నాయి. చెరువులోని నీటిని ఫ్యూరిపై చేసి తరువాత గ్రామాలకు సరఫరా చేయాలి కానీ చెరువు నుండి నేరుగా నీటితో సరఫరా చేస్తున్నారా ..? అనే అనుమానం వ్యక్తం అవుతుంది. లేదా పైప్ లైన్లు లో ఎక్కడైనా లీక్ ఉండి మట్టి కలిసి వస్తుందా అనే దానిపై అధికారులు దృష్టి సారించి,
ప్రజలు త్రాగ గలిగేలా మంచి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## పోరాట పటిమ తగ్గలేదు..


ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి ఏడాది పూర్తిఅయినా ఇంకా విరమించలేదేమని ప్రశ్నించుకుం టున్న జనం ఆకలిపై, అసమానతలపై అన్యాయాలపై ఎన్నాళ్ళు యుద్ధంసాగించాలో ఆలోచించడం లేదు, ప్రశ్నించుకోవడం లేదు. ఇలాంటి ప్రశ్నల వేస్తే పాలకుల కు ఆగ్రహం కలుగుతుంది. ఎక్కడో జరుగుతున్న యుద్ధం గురించి ప్రశ్నలు వేసుకోవడం వల్ల ఎవరికీ ఎటువంటి ప్రమాదం ఉండదు.నిజానికి ఇది ఆ రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కాదు.యావత్ మానవాళిపై జరుగుతున్న యుద్ధం.మనిషిలో ఆధిప త్య ధోరణులు తొలగే వరకూ యుద్ధాలు జరుగుతూనే ఉంటాయి. తమ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవ డం కోసం యుద్ధాన్ని ప్రారంభించామని రష్యా అంటూండగా తమ ప్రాదేశిక సరిహద్దులను రక్షించుకోవ డానికి యుద్ధం చేస్తున్నామనిమ ఉక్రెయిన్ చెబుతోంది. ఇందులో ఎవరి వాదన వారికి న్యాయంగా కనిపిస్తుంది. సామాన్యులకు ఇవేమీ అవసరం లేదు.సమస్యలు లేకుం డా తమ జీవితాలు సాఫీగా, సజావుగా జరగాలని వారు కోరుకుంటారు. అన్ని దేశాల్లో సామాన్యుల ఆలోచనలు, అభిప్రాయాలూ ఒకేలా ఉంటాయి. జీవితం పరుగు పందెంలా తయారైనప్పుడు మనిషి తనకుటుంబ అవస రాలను సమకూర్చుకోవడం నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నాడు. ఇది కూడా ఒక యుద్ధమే.నిత్యావసర వస్తువు ల ధరలు పెరగడానికి ప్రభుత్వమే కారణ మని వినియోగ దారులంటూ ఉంటారు వినియోగదారులలో పొదుపు లేకపోవడం వల్ల,అవసరానికి మించి ఖర్చు చేయడం వల్ల,వృధా వల్ల ధరలు పెరిగిపోతున్నాయని ప్రభుత్వా లు అంటూంటాయి.అదీ కరెక్టే,ఇదీ కరెక్టే.ఉక్రెయిన్ పై రష్యా దాడి వంటి విపరిణామాల వల్ల ధరలు పెరుగుతు న్నాయంటే అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది దీనిని నివారించలేమా అంటే ఇందుకు రష్యాయే సమాధానం చెప్పాలి.మూడు దశాబ్దాల క్రితం కోల్పోయినతన భూభాగాలను తిరిగి దక్కించుకోవడం కోసం రష్యా ఇప్పుడు యుద్ధాన్ని ప్రారంభించడానికి పశ్చిమ దేశాల కవ్వింపు ధోరణులే కారణమని అంటోం ది. ఉక్రెయిన్‌ల స్వతంత్రతను దెబ్బతీయడానికి రష్యా ప్రయత్నిస్తున్నందు వల్లనే ఆ దేశానికి తాము సాయం అందిస్తున్నామని అమెరికా సహా పశ్చిమ దేశాలంటు న్నాయి. నిజానికి ఇది యుద్ధం వరకూ వెళ్ళాల్సిన సమస్యకాదు. సామరస్యంగా కూర్చుని చర్చించుకోవ ల్సిన సమస్య. ఈవిషయంలో అటు అమెరికా,ఇటు రష్యా మొండిగానూ, వితండంగానూ వాదిస్తున్నాయి. అప్పటికీ అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా,ఒక నాడు అగ్రరాజ్య ప్రాభవాన్ని అనుభవించిన రష్యా రెండూ కూడా సంఘర్షణ ధోరణులను విడనాడకపోవ డం వల్ల పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. వైరివర్గా లు సంఘర్షణకు దిగినప్పుడు వాటి మధ్య సామరస్యం కుదర్చాల్సిన సంస్థలు, లేదా వ్యక్తులు చేతగానితనంతో వ్యవహరిస్తున్నందువల్ల రావణ కాష్టంలా ఈ ఘర్షణలు కొనసాగుతూనేఉంటున్నాయి. ఐక్యరాజ్యసమితి తన ప్రాభవాన్నికోల్పోయింది. సమితి మాటేశిరోధార్యంగా పాటించే రోజులు పోయాయి. సమతిలో భద్రతా మండ లిలో వీటో హక్కును అమెరికా, చైనా, రష్యా తదితర దేశాలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి ప్రయత్ని స్తున్నాయే తప్ప విశ్వశాంతి కోసం కృషి చేయడం లేదు. ఆనాడు వియత్నాం యుద్ధం సమయంలోనూ, తర్వాత ఇరాన్, ఇరాక్‌ల మధ్య జరిగిన యుద్ధం సమయంలో నూ, అఫ్ఘనిస్తాన్ యుద్ధ సమయంలోనూ ఐక్యరాజ్య సమితి ప్రేక్షక పాత్రే వహించింది.ఇప్పుడు కూడా అదే పాత్రపోషిస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి మొదలైన నాటి నుంచి తన వీటో హక్కును రష్యాకు అనుకూలంగా ఉప యోగిస్తూ వచ్చిన చైనా ఇప్పుడు కొత్తగా రాజీ కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఉక్రెయిన్‌పై దాడి ప్రారం భమై ఏడాది పూర్తి అయిన సందర్భంగా అమెరికా కొత్త గా ఆంక్షలు ప్రకటించింది.మరో వంక ఉక్రెయిన్ అధ్యక్షు డు జెలెన్‌స్కీ ఏడాది గడిచినా తమ పౌరుల్లో ఏమాత్రం చేవ తగ్గలేదనీ, అంటే ఇందుకు రష్యాయే సమాధానం చెప్పాలి.మూడు దశాబ్దాల క్రితం కోల్పోయినతన భూభాగాలను తిరిగి దక్కించుకోవడం కోసం రష్యా ఇప్పుడు యుద్ధాన్ని ప్రారంభించడానికి పశ్చిమ దేశాల కవ్వింపు ధోరణులే కారణమని అంటోం ది. ఉక్రెయిన్‌ల స్వతంత్రతను దెబ్బతీయడానికి రష్యా ప్రయత్నిస్తున్నందు వల్లనే ఆ దేశానికి తాము సాయం అందిస్తున్నామని అమెరికా సహా పశ్చిమ దేశాలంటు న్నాయి. నిజానికి ఇది యుద్ధం వరకూ వెళ్ళాల్సిన సమస్యకాదు. సామరస్యంగా కూర్చుని చర్చించుకోవ ల్సిన సమస్య. ఈవిషయంలో అటు అమెరికా,ఇటు రష్యా మొండిగానూ, వితండంగానూ వాదిస్తున్నాయి. అప్పటికీ అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా,ఒక నాడు అగ్రరాజ్య ప్రాభవాన్ని అనుభవించిన రష్యా రెండూ కూడా సంఘర్షణ ధోరణులను విడనాడకపోవ డం వల్ల పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. మరింత సంకల్ప దీక్షతో పోరాటం సాగి స్తున్నారనీ, ఇదే దీక్షను కొనసాగిస్తారని ప్రసార మాధ్య మాల ద్వారా తెలియజేశారు. యుద్ధం ఆగలేదు. యుద్ధో న్మాదం ఆగలేదు.పోరాట పటిమ సన్నగిలలేదు.ల క్ష్యాల ను సాధించేవరకూ అవి కొనసాగుతూనే ఉంటాయి.

# అభివృద్ధి కేరాఫ్ ఎమ్మెల్యే కందాళ

**- తీరిపోనున్న తురకగూడెం గ్రామస్తుల కష్టాలు..**

**- ఏళ్లనాటి ఎదురు చూపులు ఫలించాయని రైతుల సంతోషం...**





పాలేరు, ఆగస్ట్ 14(తీన్మార్ న్యూస్): మండలంలోని తురకగూడెం గ్రామస్తులకు, రైతులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శుభవార్త వినిపించారు. ఎన్నో ఏళ్లుగా తమ ఊరి పక్కన గ్రామాలైన కిష్టాపురం , చింతల తండా గ్రామాలను కలిపే లింక్ రోడ్లను బీటీ రోడ్ గా మార్చాలని కోరుతున్నారు. తురకగూడెం ఊరు మధ్య నుండి కిష్టాపురం రోడ్ కలిసే లింక్ రోడ్ , తురకగూడెం - చింతలతండా గ్రామాలను కలిపే మరొక లింక్ రోడ్లకు బీటీ రోడ్ వేయాలని రైతులు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు. తురకగూడెంలో ఉండే రైతులు పొలం పనులకు వెళ్ళాలంటే కూడా ఈ రెండు దారులే దిక్కు దాదాపు 80 శాతం రైతులు ఈ రోడ్లనే పొలం దగ్గరకు వెళ్ళాలంటే ఉపయోగిస్తారు. సరైన రోడ్ సౌకర్యం లేక వర్షాకాలం వస్తె బురదలో పొలాలకు వెళ్ళాలంటే వాహనదారులు, రైతులు యాతన పడ్డారు. ఇక పొలం, చెల్లలోని ఉన్న ధాన్యాన్ని ఇంటికి తరలించాలి అంటే కనీసం ఎడ్ల బండి, ట్రాక్టర్ వెళ్ళే పరిస్థితి లేక ఇన్నాళ్లు నానా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చొరవతో ఈ రెండు లింక్ రోడ్లకు నిధులు మంజూరు కావడంతో తురక గూడెం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి లో బాగంగా 8 రోడ్లకు గాను 14 కోట్ల 52 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది. అందులో తురకగూడెం

- కిష్టాపురం లింక్ రోడ్ కు 1కోటి 8లక్షల రూపాయలు తురకగూడెం
- చింతల తండా లింక్ రోడ్ కు 1కోటి 80 లక్షల రూపాయల

నిధుల మంజూరు అయ్యాయి. ఈ రోడ్లకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్లనే మహర్దశ కలిగింది. గతంలో బీటీ రోడ్ పడుతుందని ఆశపడ్డ పనులకు నిధుల కేటాయింపు జరగక వదిలేశారు. అసలు ఈ రోడ్లను పట్టించుంటారా లేదా అని గ్రామస్తులు ఆశ వదులుకున్న సమయంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆశలను సజీవంగా నిలిపి అభివృద్ధికి పునాదులు వేశారు. ఈ రోడ్ల అభివృద్ధితో ఈ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయినట్టే. ఈ సందర్భంగా తురకగూడెం గ్రామస్తులు, రైతులు ఎమ్మెల్యే కందాళకు కృతజ్ఞతలు తెలిపారు.

# వలస వాదులకు అడ్డాగా ఖమ్మం జిల్లా

**- గత చరిత్ర అంతా వారిదే పై చేయి**

**- ఇప్పటికే అనేక మందికి అందలం..**

**- కొనసాగుతున్న వలస వాదం..**

పాలేరు, ఆగస్ట్ 14(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలది ఒక దారి అయితే ఖమ్మం జిల్లాది మరో దారి ఈ విషయం అనేక సార్లు నిరూపితమైంది. రాష్ట్రం మొత్తం ఒక పార్టీ గాలి వీస్తే ఖమ్మం జిల్లాలో మాత్రం దానికి పూర్తి వ్యతిరేక గాలి వీచడం మామూలే. ఈ సందర్భంగా తెలంగాణలో ఒక ఒక సామెత గుర్తుకు వచ్చింది .మట్టికి పోయిన మనోడు కావాలని అనే సామెతను వాడుతూ పెద్దలు మనది అనేది ఎంత ముఖ్యమో తెలియజేసేందుకు ఆ సామెతను ఉపయోగిస్తే ఖమ్మం జిల్లా ప్రజలకు మాత్రం అది అబ్బినట్టు లేదు. ఖమ్మం జిల్లా గత చరిత్ర అంతా వలస వాదులదే. ఎక్కడ నుండో వచ్చు ఇక్కడ నుండే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన అనేక మంది రాజకీయ నాయకులను చూడవచ్చు అందులో కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి, నాదెండ్ల భాస్కరరావు , ఇప్పుడు పాలేరు లో పోటీకి సిద్ధం అంటున్న వైఎస్ షర్మిల వంటి వారు ఆంధ్ర, రాయలసీమ నుండి వచ్చి జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పారు. ఇక తెలంగాణ జిల్లాల నుండి కూడా ఇక్కడ రాజకీయాలను ప్రభావితం చేసిన వారు కూడా ఉన్నారు. అందులో ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారది వంటి వారు కూడా ఉన్నారు.

అసంతృప్తితో స్థానిక నేతలు...


దాదాపు అన్ని పార్టీలకు చెందిన స్థానిక నేతలు తమ అంతరార్థన్ని బయటికి వెళ్ళబుచ్చుకొలేక, పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదు తమలో తామే మధనపడుతూ కూడా పార్టీ నిర్ణయాలను పాటిస్తున్న నేతలే అధికం. స్థానికుడిగా ఉండి పార్టీలు ఎందుకు విస్మరిస్తున్నాయో అనే మీమాంసలో జిల్లా నాయకులు తమ అనుచరుల దగ్గర మనో వేదన పడుతున్నట్టు తెలుస్తోంది. వలస వాదుల కంటే తాము ఎక్కడ తక్కువేమీ కాదు ఐనను తమను కాదని వలస వాదులకు పెద్ద పీట వేయడం అంటే తమను చిన్న చూపు చూడడమే అని స్థానిక నేతలు బాధ పడుతున్నారట ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం అహర్నిషల కష్టపడుతూ పార్టీ బలోపేతం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ఆస్తులను తాకట్టుపడుతూ పార్టీలు కాపాడుతుంటే చివరగా ఎన్నికల సమయంలో వలసవాదులకు టికెట్ ఇవ్వటం చాలా బాధాకరమైన తప్పని పరిస్థితుల్లో పార్టీ స్టాండ్ కు నిలబడి పోరాడుతున్న నేతలే అధికం ఇంత చేసినా పార్టీ నుండి ఎమ్మెల్యే, ఎంపి గా పోటీ చేసే అవకాశం ఇవ్వక కనీసం నామినేట్ పదవులు కూడా వలస వాదులకే దక్కడం రాజ్యసభ ఎంపీలుగా కూడా పక్క జిల్లాలకు చెందిన నాయకులకే అందలం ఎక్కించడం చూస్తే మాత్రం స్థానిక నేతలపై చిన్న చూపే మిగిలిందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఖమ్మం జిల్లా వాసులు కూడా వలస వాదానికి అలవాటు పడినట్టు ఉన్నారు. లేకపోతే ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటు అయిన తరువాత కూడా రాయల సీమకు చెందిన వైఎస్ షర్మిల పాలేరును తన రాజకీయ భవిష్యత్ కు సరైనదిగా భావించడం చూస్తుంటే వలస రాజకీయాలు ఖమ్మం జిల్లాకు ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు.

# టీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా అశోక్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

మక్తల్, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వివిధ ప్రవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపక ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం అద్యక్షులు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన ఫోరం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామానికి చెందిన అశోక్ గౌడ్ ను లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఎల్ఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



# రెండవ ఏఎన్ఎమ్ లను రెగ్యులర్ చేయాలి



మక్తల్, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రంలోని వైద్య శాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎమ్ లను రెగ్యులర్ చేయాలని తహశీల్దార్ జే సువర్ణ రాజ్, మెడికల్ ఆఫీసర్స్ తిరుపతయ్య, కు ఏఎన్ఎమ్ బృందం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎమ్ లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎమ్ లను బేషరత్ గా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ అధ్వర్యంలో పోరాటం చేసినా విషయాన్ని గుర్తు చేశారు. గత నెలలో 48 గంటల పాటు సమ్మె ను నిర్వహించి సమ్మెకు కూడిన డిమాండ్లతో వినతిప్రాలను అందజేశమన్నరు. ఇప్పటి వరకు ఏఎన్ఎమ్ లను ఎలాంటి చర్చలకు పిలవలేదన్నరు. ఈ నేల 16 వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయడానికి పునుకుంటమాని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి మ న్యాయమైన సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. లేని ఎడల అన్ని విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తానని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, వెంకటేశ్వరి, శివలిల, లలిత, శశికళ, మునెమ్మ , అనసూయ, పాల్గొన్నారు.

# సింగరాజుపల్లి తండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

**- నల్గొండ జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేస్తున్న సింగరాజుపల్లి తండావాసులు**

దేవరకొండ, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లా కలెక్టర్ కి డిండి మండలంలో సింగరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సింగరాజుపల్లి తండాను నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ సలహా మేరకు జిల్లా కలెక్టర్ నూతన గ్రామపంచాయతీ చేయాలని సింగరాజుపల్లి తండావాసులు ఈ వినతి పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు రామావత్ శంకర్ నాయక్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్త్యా బిక్షపతి నాయక్, లెక్చరర్ గోపి, కుమార్, సొమ్లు, లక్ష్మీపతి, శ్రీకాంత్,. రాకేష్, తిరుపతి, శ్రీను, సతీష్, కుమార్, సంతోష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడి జన్మదినం మరవని మిత్రులు



మక్తల్, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన శివ, నిరంజన్, శేఖర్, అంజి, రాము ప్రాణ స్నేహితులు ప్రింటింగ్ ప్రెస్ వ్యాపారి అయిన శివ ఏప్రిల్ లో హఠాత్తుగా గుండెపోటుతో మరణించాడు. ఆగస్టు 14 శివ జన్మదిన సందర్భంగా ఎవరికి గుర్తులేకున్నా ఈ నలుగురు మిత్రులు శివ స్వగ్రామానికి వెళ్లి సమాధిపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శివతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సందర్భంగా పేద విద్యార్థులకు మిత్రుడి పేరుతో పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. మనిషిని మట్టిలో కలిపిన మరుక్షణమే బంధాలు మర్చిపోతున్న ఈ కాలంలో ఎలాంటి రక్తసంబంధం లేకుండా స్నేహితుడిని గుర్తుపెట్టుకున్న వీరి స్నేహాన్ని చూసి పలువురు స్నేహమేరా జీవితం అనే పదానికి ఈ స్నేహితులే నిదర్శనం అని అభినందిస్తున్నారు.

# గంగయ్యని పరామర్శించిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): డిండి మండలం, ఖానాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల కార్యదర్శి బొడ్డుపల్లి జయంత్ తండ్రి బొడ్డుపల్లి గంగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు క్రింద పడి హైదరాబాద్ లోని మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

గంగయ్యని సోమవారం దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాజినేని వెంకటేశ్వర్ రావు,పేర్వాల జంగా రెడ్డ్, కృష్ణారెడ్డి, ఉప్పుగంటి ప్రశాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం



**- హత్య చేసినట్లుగా ఆనవాలు**

పెబ్బేరు, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామ సమీపంలోని పుష్కర ఘాట్ దగ్గర సోమవారం గుర్తు తెలియని శవాన్ని గుర్తించినట్లు ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు. కొందరు వ్యక్తులు పోలీసులకు తెలపగా వెంటనే సంఘటనా స్థలానికి ఎస్ఐ చేరుకున్నారు. సంఘటనా స్థలంలో గుర్తు తెలియని శవానికి కత్తితో పొడిచినట్లు తెలిపారు. పోలీసులు తలపై, ముఖంపై గాయాలు ఉన్నాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి మృతదేహాన్ని ఘాట్ దగ్గర పడవేశారని తెలిపారు. ఈ ఘటనపై విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జాతీయ జెండాల పంపిణీ



రాజాపేట, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): ఆజాదిక అమృత్మహోత్సవం లో భాగంగా సోమవారం మండలంలోని కొత్తజాల గ్రామంలో ఇంటింటికి జాతీయ జెండానుగ్రామ సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో **పంచాయతీ కార్యదర్శి మమత, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.**

## కంటి వెలుగు సరే.. సాధారణ సేవలేవి

మంచిర్యాల:అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఆయా జిల్లాల్లో విజయవంతానికి కృషి చేయాలంటూ పాలనాధికారి, వైద్యారోగ్యశాఖ అధికారులకు ఆదేశాలిచ్చింది. ఈ సూచనలకు అనుగుణంగానే వైద్యాధికారులు కంటి వెలుగుకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా నెలల ముందు నుంచే దీనిపైనే దృష్టిపెట్టారు. దీంతో సాధారణ సేవలకు బాధితులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఏచిన్న ఆరోగ్యసమస్యకైనా పెద్దాసుపత్రి బాట పట్టాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల వైద్యాధికారులకు శిబిరాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడంతో ఆయా వైద్యులు కంటి వెలుగుకే పరిమితమవుతున్నారు.

# కేవి.లో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**– ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్**





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం లోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి లో తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సరోజనా రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో బోధన సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని వారన్నారు. ముఖ్యంగా మ్యాథ్స్, సైన్స్, హిందీ సబ్జెక్టు టీచర్ల లేరని, దీంతో పోర్షన్ సకాలంలో పూర్తి కాక విద్యార్థులు చదువులో వెనకబడి పోతున్నారని వారన్నారు. కేంద్రీయ విద్యాలయంలో ఆట స్థలం, మరుగుదొడ్లు, మూత్రశాలలు అధ్వాన్నంగా ఉన్నాయని, పలుమార్లు ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసినా, పట్టించుకోవడం లేదన్నారు. భువనగిరి బైపాస్ లో కేంద్రీయ విద్యాలయం నూతన భవనం ను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాఠశాల ఉన్న స్థలంలో ప్రహరీగోడ లేకపోవడంతో పాములు, తేళ్ళు, విషపురుగులు వస్తున్నాయని వారు తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్. ఎం. సి.) నా ఏర్పాటు చేయాలని, కమిటీ సమావేశాలు సక్రమంగా జరిగేలా చూడాలని వారు కలెక్టర్ ను కోరారు.

కేంద్రీయ విద్యాలయంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని, టీచింగ్ సిబ్బందిని వెంటనే నియమించాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పిన్నింటి స్టాన్లీ, ఆర్.హైమావతి, పి. సరితా, రాణి, జి.సమత, ఎండి హమీద్, జీ.వెంకటేశం, శ్రీనివాసరావు, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి పై అవగాహన

**– మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు**





రాజోలి, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16నుంచి 31వరకు రాజోలి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కుష్ఠు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి రోజూ ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి లెప్రసి సర్వే చేయాలని ఆయన అన్నారు. స్పర్శ లేని మచ్చలు, ఎర్రని రాగి రంగుల మచ్చలు, గోధుమ రంగు గల మచ్చలు, కాళ్ళు చేతులలో తిమ్మిర్లు, చమట రాకుండా ఉన్న మచ్చలు, తదితర లక్షణాలు ఉన్న వారు తమ సిబ్బంది కి చెప్పాలని ఆయన అన్నారు. లేప్రసి ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో అంగవైకల్యం ఏర్పడుతుందని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 6గంటల నుంచి 9 గంటల వరకు ఆశా వర్కర్లు ఇంత్నింటికి తిరిగి 20ఇళ్ళు లెప్రసీ సర్వే చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, లెప్రశి నోడల్ పర్సన్ రంజిత్ కుమార్, ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకోము




దామరచర్ల, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): బీసీ గురుకుల లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ప్రకారం దక్కాల్సిన వాటా బీసీలకు దక్కడం లేదని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ల విషయంలో మరియు ఉద్యోగాల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైతే రిజర్వేషన్ ఉన్నదో రిజర్వేషన్ అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నటువంటి గురుకుల అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. బీసీ విద్యార్థులకు కేటాయించవలసినటువంటి సీట్లను ఇతర కులాలకు కేటాయిస్తూ బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన గురుకులాలు మరియు సాంఘిక సంక్షేమ గురుకులాల్లో కులాల ప్రాతిపదికైనా ఉన్నటువంటి రిజర్వేషన్లకు మించి ఇవ్వకుండా నిబంధనలు పాటిస్తుంటే బీసీ గురుకులాల్లో మాత్రం బీసీల కోటాను తగ్గిస్తూ ఇతర కులాలకి అడ్మిషన్లు కావచ్చు ఉద్యోగాలు గాని ఎక్కువ ఇవ్వడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతేకాకుండా గిరిజన గురుకులాల్లో ఉద్యోగ నియామక ప్రక్రియలో గిరిజన అభ్యర్థులకు ఏ విధంగా అయితే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారో బీసీ గురుకులాల్లో కూడా బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతనే ఇతర కులాలకు కేటాయించాలని చెప్పేసి డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ గురుకుల సెక్రటరీ పోస్టుకు బీసీ ఐఏఎస్ అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా బీసీ గురుకులంలో బీసీ విద్యార్థులకు బీసీ ఉద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలి



దామరచర్ల, ఆగస్టు 14(తీన్మార్ న్యూస్): ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని దామరచర్ల మండల నాయకులు గద్దల సైదులు మహారాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల తరపున ధర్మ సమాజ్ పార్టీ వచ్చింది అన్నారు. సంపంద కులాల తరఫున రాజకీయ సమరానికి సిద్ధమవుతున్న ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభ ఈనెల 16 న నల్లగొండ జిల్లా లో క్లాక్ టవర్ దగ్గర నిర్వహించనునట్లు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథులుగా సభకు హాజరు అవుతున్నారు. కావున మండలంలోని విద్యావంతులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాస్వామ్య ప్రేమికులు అందరూ ఆవిర్భావ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గద్దల సైదులు మహారాజ్, మల్లికార్జున మహారాజ్, చిన్ని మహారాజ్, నరేష్ మహారాజ్, దేవేందర్ మహారాజ్, నాగరాజు మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణకు మోక్షమెప్పుడు?



కోరుట్ల: కోరుట్ల పట్టణంలో ప్రధాన రహదారులు విస్తరణ కోసం ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. పట్టణంలోనే అత్యంత రద్దీ దారులైన అయిలాపూర్‌రోడ్, కల్లూర్‌రోడ్, గాంధీరోడ్‌లు విస్తరించేందుకు మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసి ఏళ్లు గడుస్తున్నా ఆచరణకు నోచుకోవడం లేదు. కల్లూర్‌రోడ్డును 60 ఫీట్లు విస్తరించేందుకు మున్సిపల్ పాలకులు గతంలోనే తీర్మానం చేశారు. రోడ్డుపై రాకపోకలకు ప్రజలు రెండేళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో గతేడాది ప్రధాన రహదారి నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు రెండు వరుసల రోడ్డు, ఇరువైపులా మురుగు కాలువ నిర్మించేందుకు రూ.70 లక్షల పట్టణ ప్రగతి నిధులను కేటాయించారు. ఎదురెదురుగా భారీ వాహనాలు వెళ్లేందుకు వీలు లేకపోవడం,

## వీధికుక్కలను పట్టుకునేందుకు

# నేపాల్ నుంచి క్యాచింగ్ బృందాలు..




నిజామాబాద్ :హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో కొద్ది రోజుల క్రితం జరిగిన హృదయవిదాయక ఘటన సమాజాన్ని తీవ్రంగా కలిచి వేసింది. నాలుగైదు ఊర కుక్కలు కలిసి ఐదేండ్ల బాలుడిపై దాడి చేసి చంపేసిన దృశ్యాలు అందరి మదిని కదిలించాయి. అంబర్‌పేటలో ప్రాణాలు కోల్పోయిన సదరు బాలుడి స్వస్థలం నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం. ఆ కుటుంబం బతుకు దెరువు కోసం రాజధానికి వెళ్లింది. ఈ ఘటన వెలుగు చూసిన వెంటనే ఊర కుక్కల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వీధుల్లో కుక్కల సంతతిని నివారించేందుకు వెంటనే యాక్షన్ ప్లాన్ తయారు చేసి చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘాలకు ఆదేశాలను జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని మున్సిపల్ కమిషనర్లు హుటాహుటిన చర్యలకు ఉపక్రమించారు. నిజామాబాద్‌లో జోన్ల వారీగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు. ఆర్మూర్, బోధన్, భీంగల్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడల్లోనూ కమిషనర్లు రంగంలోకి దిగి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి కుక్కల బెడదను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. కుక్కలను పట్టుకునేందుకు నేపాల్ బృందాలను తీసుకు వస్తున్నట్లు సమాచారం. నిజామాబాద్ నగరపాలక సంస్థలో ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. నేపాల్‌కు చెందిన నిపుణులు చాకచక్యంగా కుక్కలను పట్టుకోవడంలో నిష్ణాతులు. ప్రమాదకమైన జంతువులను సైతం బంధిస్తారు. వీరితో తక్కువ సమయంలో ఎక్కువ మూగ జీవాలను బంధించనున్నారు. వీటి ద్వారా ప్రజల ప్రాణాలకు హాని కలుగకుండా ఉండేందుకు గతంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను పాటించనున్నారు. కుక్కలను చంపకుండా కేవలం వాటి సంతాన నియంత్రణతో పాటు కుక్క కాటు వంటి ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టనున్నారు. శునకాలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు కూడా నిర్వహించనున్నారు. అప్పటికప్పుడు కుక్కలను పట్టుకునేలా కార్యాచరణ సిద్ధమైంది. ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యతగా కుక్కలను పట్టుకుని యాంటీ రేబిస్ టీకాలను వేసే పనిని చేపట్టనున్నారు. గతంలో శస్త్ర చికిత్స జరిగిందో లేదో కూడా తెలుసుకుంటారు. అప్పటికే టీకా ఇచ్చి ఉంటే వాటిని వదిలేస్తారు. లేదంటే ఆరోగ్య కేంద్రానికి తరలించి సంతాన నిరో ధక టీకాలు వేస్తారు. ప్రస్తుతం కుక్కల నియంత్రణ కార్యాచరణ బల్దియాకు పెద్ద మొత్తంలో నిధుల ఖర్చుకు దారితీయనుంది. ఒక కుక్కకు శస్త్ర చికిత్స చేసి, యాంటీ రేబిస్ టీకా వేయడానికి వెయ్యి నుంచి రూ.1,500వరకు ఖర్చు అవుతున్నట్లు సమాచారం. ఎక్కువ వ్యయం అవుతున్నా భవిష్యత్తులో వీధి కుక్కల సంఖ్య తగ్గించేందుకు తాజాగా చేపట్టబోయే చర్యలు దోహదం చేయనున్నాయి.

# రైతు భూమిలో వైకుంఠధామం!




సంగారెడ్డి :మృతదేహాలను పూడ్చుతున్నారు. ఇది ప్రభుత్వ భూమిగానే భావించిన అధికారులూ కనీస సమాచారం తీసుకోకుండానే అక్కడే వైకుంఠధామం నిర్మించారు. సర్వే చేయించుకున్న రైతు అది తన భూమేనన్న విషయాన్ని ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చారు. అంతేకాదు.. ఇక్కడ శవాలను పూడ్చరాదంటూ సూచిక ఏర్పాటు చేయించారు. ఇటీవల మరణించిన ఓ వ్యక్తిని పూడ్చేందుకు మృతదేహాన్ని అక్కడకు తీసుకెళ్లగా.. పట్టాదారు అభ్యంతరం తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోను అని స్పష్టం చేయడంతో చేసేదేమీ లేక వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. కనీస విచారణ చేయకుండా, వాస్తవాలను పరిశీలించకుండా పట్టాభూమిలో నిర్మించిన వైకుంఠధామం నిరుపయోగంగా ఉంచాల్సిన పరిస్థితి. రాయికోడ్ మండల కేంద్రంలో వెలుగు చూసిన ఈ విషయమై ఆరా తీయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. 'గ్రామంలోని సర్వే సంఖ్య 158లో మా అన్నదమ్ములిద్దరికీ కలిపి 9.15 ఎకరాల భూమి ఉంది. ఇందులోనే కొంత విస్తీర్ణంలో చాలా రోజులుగా గ్రామస్థులు మృతదేహాలను పూడ్చుతున్నారు. ఇక్కడే వైకుంఠధామం కట్టాలని అప్పట్లో అధికారులు నిర్ణయించారు. భూమిహద్దుల విషయంలో మాకు అనుమానాలున్నాయని చెప్పాం. సర్వే చేసిన తర్వాతే నిర్మించాలని కోరాం. అయినా పట్టించుకోలేదు. నిర్మాణం పూర్తి చేశారు. ఆ తర్వాత సర్వే చేశారు. వైకుంఠధామం మా పట్టా భూమిలోనే ఉందనే విషయం స్పష్టమైంది. అధికారులూ సర్వే ప్రతుల్లోనూ అదే విషయాన్ని పేర్కొన్నారు. అందుకే ఎవరూ ఇచ్చట శవాలు పూడ్చిపెట్టొద్దంటూ సూచిక ఏర్పాటు చేశామని' పట్టాదారుడు మంగా అ శోక్‌పటేల్ వివరించారు. గతంలో సర్వే చేయగా అశోక్ పటేల్ చెప్పింది వాస్తవమేనని తేలింది. గ్రామస్థులు ఏళ్లుగా ఇక్కడే మృతదేహాలను పూడ్చిపెడుతున్నారు. అప్పట్లో సర్వే చేయలేదు. ఇటీవల పట్టాదారు సూచిక ఏర్పాటు చేసిన విషయం తెలిసి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటాం.

# తీర్మానం లేని పనులు.. రద్దయిన నిధులు



మద్దూరు :వాటిని హడావిడిగా పలు కారణాలతో సభలో తీర్మానం లేకుండానే చేపట్టడంతో అనంతరం కొన్నిచోట్ల రద్దయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం 2021–22 సంబంధించి మద్దూరు మండల పరిషత్తుకు రాష్ట్ర ప్రణాళిక సంస్థ (ఎస్ఎఫ్‌సీ) ద్వారా రూ.22.64 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. నిధుల వినియోగం ఆలస్యం అవుతోంది. వాటిని ఎంపీటీసీ సభ్యుల తీర్మానాలు లేకుండానే గ్రామాల్లో పనులకు కేటాయించారు. నర్సాయపల్లిలో ముదిరాజ్ కమ్యునిటీ భవనానికి రూ.10 లక్షలు, మర్మాములలో మురుగు కాలువకు రూ.2.19 లక్షలు, బెక్కల్‌లో సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు, వల్లంపట్ల ఎస్సీ కాలనీ రోడ్డుకు రూ.4 లక్షలు, కొండాపూర్ మల్లన్నగుట్ట వద్ద ఎస్టీ కాలనీలో నీటి సౌకర్యానికి రూ.1.45 లక్షలు కేటా యించారు. గుత్తేదారులు ఆయా గ్రామాల్లో పనులు ప్రారంభించారు. కొన్ని గ్రామాల్లో పూర్తయ్యాయి. నిధుల కేటాయింపుపై ఎంపీటీసీలకు సమాచారం లేదు. గతేడాది నవంబరులో జరిగిన మండల సభలో కేటాయింపుపై తీర్మానం చేసినట్టు ప్రొసీడింగ్స్ సృష్టించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై పలువురు ఎంపీటీసీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై పది రోజుల క్రితం ఎంపీపీ, వైస్ ఎంపీపీ భర్త మధ్య కార్యాలయంలో వాగ్వాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది. తీర్మానం లేకుండా నిధులు కేటాయించడంపైట్క సభ్యులు అసంతృప్తిగా ఉండటంతో ఆయా గ్రామాల్లోని అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను అధికారులు రద్దు చేశారు. పూర్తయిన వాటికి వేరే పథకం ద్వారా నిధులు సమకూర్చనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్‌తో మాట్లాడగా ఇంతకు ముందు ఆయా పనులకు కేటాయించిన నిధులను రద్దు చేశామన్నారు. త్వరలో సభ్యులతో సమావేశమై వారి తీర్మానాల మేరకు కేటాయింపు ఉంటుందని వివరించారు.

# అక్కరకు రాకుండానే ఆ యుష్షు తీరుతోంది..



జూలూరుపాడు:ఉరుకులు.. పరుగుల జీవితంలో కొంత సమయమైనా ఆరో గ్యం కోసం కేటాయిం చాలనుకునే వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ఇక్కడకు వచ్చే వారి కోసం తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం ఏర్పాటు చేశారు. కేంద్రంలో ప్రకృతి వైద్యంపై శిక్షణ, యోగా, ఫిజియోథెరపీ వంటి వైద్య చికిత్సలు అందించాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడటం లేదు. అక్కడక్కడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా, ఆశా కార్యకర్తలకు శిక్షణ, వంటింటి వైద్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్న దాఖలాలు లేవు. దీనికి తగిన వాతావరణం లేకపోవడం సమస్యగా మారింది. ముఖ్యంగా ప్రకృతితో మమేకమై ఊరట పొందటానికి జనం ఆరాట పడుతున్నారు. ఏ కేంద్రంలోనూ యోగా శిక్షణ ప్రారంభించలేదు. సిబ్బందిని నియమించకపోవడంతో తాళాలు వేసి కనిపిస్తున్నాయి. కాంట్రాక్టు పద్ధతిపై యోగా శిక్షకులను తీసుకోవాలని నిర్ణయించినాఇట్లాంటి పరిస్థితుల్లో ప్రకృతి వైద్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆరోగ్య స్వస్థత కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో వీటి కోసం షెడ్లు నిర్మించినా ఎలాంటి సేవలు ఇంతవరకూ అందుబాటు లోకి రాలేదు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో ఆయుష్ విభాగం కింద భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 12 ఆరోగ్య స్వస్థత కేంద్రాలు (హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు) ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి జాతీయ ఆయుష్ మిషన్ ద్వారా రూ.6లక్షలు మంజూరు చేశారు. స్వస్థత కేంద్రంలో యోగా షెడ్డు నిరించి, ఇక్కడకు వచ్చే వారి కోసం తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం ఏర్పాటు చేశారు. కేంద్రంలో ప్రకృతి వైద్యంపై శిక్షణ, యోగా, ఫిజియోథెరపీ వంటి వైద్య చికిత్సలు అందించాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడటం లేదు. అక్కడక్కడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా, ఆశా కార్యకర్తలకు శిక్షణ, వంటింటి వైద్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్న దాఖలాలు లేవు. ఆరోగ్య స్వస్థత కేంద్రాల్లో యోగా శిక్షకుడు, సీహెచ్‌వో, ఫార్మసిస్టు, పారామెడికల్ సిబ్బంది విధులు నిర్వహించాలి. యోగా శిక్షకులను ఎక్కడా నియమించలేదు. రూ.లక్షల నిధులతో నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. వాటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రభుత్వం నిర్మించి ఏడాది కావస్తున్నా జిల్లాలోని ఏ కేంద్రంలోనూ యోగా శిక్షణ ప్రారంభించలేదు. సిబ్బందిని నియమించకపోవడంతో తాళాలు వేసి కనిపిస్తున్నాయి. కాంట్రాక్టు పద్ధతిపై యోగా శిక్షకులను తీసుకోవాలని నిర్ణయించినా తరువాత ఆ విషయం గురించి అధికారులు పట్టించుకోలేదు. జిల్లాలో 11 చోట్ల షెడ్ల నిర్మాణం పూర్తయింది. ఒక్క చోట మాత్రమే మరికొంత పని ఉంది. ఇంతవరకు యోగా శిక్షకులను నియమించలేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. సిబ్బందిని నియమిస్తే ఆయా సేవలు ప్రారంభిస్తాం.

# మానేరు తీరానికి పర్యాటక తోరణం



రాజన్న సిరిసిల్ల :నాడు సిరిసిల్ల పట్టణానికి ఏకైక పెద్దవాగుగా చెప్పుకునే మానేరువాగు పెద్ద పేగు ఎండి పోయి ఎడారిగా మారింది. వర్షాధార ప్రాజెక్టుగా చెప్పుకునే నర్మాల ఎగువ మానేరు నిండి మత్తడి దూకిన నీటితోనే వాగులో నీరు కనిపించేది. తీవ్ర కరువు దుర్భిక్షంతో కొట్టుమిట్టాడిన మెట్ట నేలను గోదావరి జలాలతో అభిషేకిస్తానంటూ మంత్రి కేటీఆర్ ఆనాడు ఇచ్చిన మాటను నెరవేర్చారు. మాన్వాడ వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన శ్రీరాజరాజేశ్వర జలాశయం (ఎస్సారార్)తో సిరిసిల్ల పట్టణంలోని బ్రిడ్జి వరకు గోదావరి జలాలు ఎదురెక్కి, బతుకమ్మ ఘాట్ వద్ద గంగమ్మను తాకాయి. వాగులో కేవలం వానకాలంలోనే కనిపించే నీళ్లు ఎస్సారార్ జలాశయంతో ఏడాది పొడవునా నిల్వ ఉంటున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 11, 12 ద్వారా మల్లన్న సాగర్ నుంచి ఎగువ మానేరుకు గోదావరి జలాలను ఎత్తిపోస్తున్నారు. 32 అడుగుల ఎత్తు ఉన్న నర్మాల ప్రాజెక్టులోకి మూడేళ్లుగా గోదావరి జలాలు భారీగా చేరుతున్నాయి. మండుటెండల్లో మత్తడి దూకి ఎస్సారార్ జలాశయంవైపు పరుగులు తీస్తున్నాయి. దీంతో 50 కిలోమీటర్ల పొడవునా భూగర్భజలాలు ఉబికి రావడమే కాకుండా, రెండు వైపులా పచ్చదనం పరుచుకుంటున్నది. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మంత్రి కేటీఆర్ కార్మిక క్షేత్రానికి పర్యాటక శోభను తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. దాదాపు 70 కోట్లతో రామప్ప గుట్టల నుంచి బ్రిడ్జి వరకు కరకట్టను నిర్మించారు. వాగు పక్కనే ఉన్న పంట చేలకు నష్టం కలుగకుండా కరకట్టను నిర్మించారు. బ్రిడ్జి నుంచి సాయిబాబా ఆలయం వరకు కుడివైపు మరో కరకట్ట నిర్మిస్తున్నారు. సుమారు మూడు కిలో మీటర్ల పొడవు, 60 ఫీట్ల వెడల్పుతో వాగు ఒడ్డున నిర్మిస్తున్న కరకట్ట కోసం తొలి విడుతగా 30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. కరకట్టపై పార్కులు, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, యోగా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. బతుకమ్మ ఘాట్, అంబాభవానీ, సాయిబాబా ఆలయాలు, బ్రిడ్జి సమీపంలో పార్కుల ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్నారు. ఆలయాలకు వచ్చే భక్తులు కొంత సేపు సేద తీరేలా పార్కులకు రూపకల్పన చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వరంగల్ భద్రకాళీ చెరువు మాదిరిగా బతుకమ్మ ఘాట్ వద్ద పెద్ద పార్కును ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఇరిగేషన్, పర్యాటక శాఖ అధికారులు గత ఆరు నెలల కింద సిరిసిల్లను సందర్శించారు. మానేరు తీరంలో పార్కులు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో స్థలాలను పరిశీలించారు. సాయిబాబా గుడి నుంచి బతుకమ్మ ఘాట్ వరకు కరకట్ట పనులు శరవేగంగా సాతుండగా, అక్కడి నుంచి బ్రిడ్జి వరకు పనులు చేపట్టాల్సి ఉన్నది. పర్యాటక, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. పండుగల వేళ మానేరు నదిలో పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక పుష్కర ఘాట్లు నిర్మించనున్నారు. ధర్మపురి, కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరం లేకుండా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న మానేరులోనే స్నానాలు, మొక్కులు తీర్చుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. నదిలోకి దిగేందుకు కరకట్ట వద్ద మెట్లు నిర్మించనున్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో నీటి వృథాకు 'చెక్'..

# సాగునీటి గోస తీర్చిన రాష్ట్ర సర్కారు

ఆదిలాబాద్, : ఉమ్మడి రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉండేది. జిల్లాలో రైతులు వానకాలంలో 5 లక్షల ఎకరాల్లో పత్తి, కంది, సోయాబీన్, ఇతర పంటలు పండిస్తారు. గతంలో వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేసేవారు. పంటలకు సరిపడా వర్షాలు పడితే కానీ పంట చేతికి వచ్చేది కాదు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పంటలను నష్టపోవాల్సి వచ్చేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం జిల్లాలోని రైతులకు సాగునీరు అందించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టులు, చెరువుల నిర్మాణాలు చేపట్టింది. సాత్నాల ప్రాజెక్టు ఆధునీకరణ పనులు చేపట్టడంతో చివరి ఆయకట్టుకు నీరు అందుతున్నది. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా 208 చెరువులకు మరమ్మతులు చేపట్టగా.. 45 వేల ఎకరాల ఆయకట్టు పెరిగింది. గత ప్రభుత్వాలు జిల్లాలో పుష్కలంగా నీటిని నిల్వచేసే అవకాశాలున్నా పట్టించుకోలేదు. దీంతో వానకాలంలో వర్షాలు పడినప్పుడు నీరంతా వృథాగా పోయేది. ఫలితంగా ఎండాకాలం ప్రారంభంలోనే భూగర్భజలాలు అడుగంటి సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడేవారు. వర్షపు నీరు వృథాగా పోకుండా రైతులు, స్థానికులకు ఉపయోగపడడంతో పాటు పశువులకు తాగునీరు లభించేలా ప్రభుత్వం జిల్లాలో చెక్‌డ్యాంలను నిర్మించింది. జిల్లాలో మొదటి విడుతలో నిర్మించిన చెక్‌డ్యాంలు రైతులు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీంతో అధికారులు మరో 60 చెక్‌డ్యాంల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో వానకాలంలో ఏటా 1400 మిల్లీ మీటర్ల వరపాతం నమోదవుతున్నది. ఎత్తయిన ప్రాంతాలు, గుట్టలు, వాగులు, వంకల ద్వారా వర్షపునీరు వృథాగా పోతున్నది. 'పరుగెత్తే నీటికి నడక నేర్పు.. నడిచే నీటికి నిలకడ నేర్పు' నినాదంతో జిల్లాలో ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాకు మొదటి విడుతలో 47 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయి. వర్షాకాలంలో నీటిని నిల్వచేసి రైతులకు ఉపయోగపడేలా చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణాలను నీటి పారుదలశాఖ అధికారులు పూర్తి చేశారు. ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ సబ్ డివిజన్‌లో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఆదిలాబాద్ సబ్‌డివిజన్‌లో 15 చెక్‌డ్యాంలు, ఇచ్చోడ సబ్‌డివిజన్‌లో 17, ఉట్నూర్ సబ్‌డివిజన్‌లో 15 చొప్పున నిర్మించారు. ఇందుకోసం రూ.126.48 కోట్లను ఖర్చు చేశారు. వానకాలంలో కురిసిన వర్షాలతో చెక్‌డ్యాంలు నిండు కుండల్లా మారాయి. యాసంగిలో 8,819 ఎకరాలకు వీటి ద్వారా సాగు నీరు అందనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. చెక్‌డ్యాంల నీటిని రైతులు మోటర్ల ద్వారా తీసుకొని స్ప్రింకర్ల ద్వారా పంటలకు పెడుతున్నారు. సర్కారు అందించిన సాయంతో తాము రెండో పంటను సాగు సాగుచేసుకునే అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాంలతో భూగర్భ నీటిమట్టం పెరిగి ఎండాకాలంలో స్థానికులకు తాగునీటి సమస్య ఉండదు.



# రైతుబంధు సాయమేదీ..

## 2వేల మంది రైతులకు తప్పని ఎదురుచూపులు




నారాయణపేట:ప్రభుత్వం అన్నదాతలకు పెట్టుబడి సాయంగా అందజేస్తున్న రైతుబంధుకు ఎదురు చూపులు తప్పడం లేదు. ప్రతియేటా వానాకాలం, యాసంగిలో రైతన్నలకు పంట పెట్టుబడి కింద ఎకరాకు రూ.5వేల చొప్పున అందజేస్తూ అండగా నిలుస్తోంది. అయితే ప్రస్తుత యాసంగి కాలానికి సంబంధించి పూర్తి స్థాయిలో రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కాలేదు. జిల్లా వ్యాప్తంగా మరో 2వేల మందికి రైతుబంధు సాయం అందాల్సి ఉంది. పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అంటూ ఎదురు చూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.జిల్లాలో 1.61లక్షల మందికి పెట్టుబడి సాయం.. : జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు 1,63,437 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. వీరందరికిగాను రూ.220.09 కోట్లు జమకావల్సి ఉండగా ఇందులో 1,61,436 మంది రైతులకు రూ.206.37 కోట్ల పంట సాయం అందింది. మరో 2001 మంది రైతులకు రైతుబంధు సాయంజమకావల్సి ఉంది. వానాకాలం పంట పెట్టుబడి సాయం వందశాతం రైతులకు అందింది. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇంకా పూర్తి స్థాయిలో అందకపోవడంతో పెట్టుబడి సాయం అందని రైతన్నలు ఎదురు చూపులు చూస్తున్నారు. జిల్లాలో రైతులకు రైతుబంధు సాయం ఇంకా పూర్తి స్థాయిలో అందలేదు. ప్రభుత్వ పరంగా సాయం అందించడంలో కొంత జాప్యం జరుగుతోంది. 2 వేల మందికి సంబంధించి రూ.14కోట్లు పెట్టుసాయం అందాల్సి ఉంది. త్వరలోనే రైతులందరికీ పెట్టుబడి సాయం ఖాతాల్లో జమయ్యే అవకాశం ఉంది.

# రూ.లక్షల్లో ఆదాయం.. అవస్థలమయం



కొత్తకోట:నీడ లేక వ్యాపారులు, రైతులు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ కూరగాయలు, సరకులు విక్రయించుకోవాల్సి వస్తోంది. జిల్లాలో అతిపెద్ద సంతలుగా పేరొందిన పెబ్బేరు, వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్‌తో పాటు మండల కేంద్రాల్లో జరిగే సంతలకు చుట్టూ పది గ్రామాల ప్రజలు కొనుగోళ్లకు వస్తుంటారు. కూరగాయలు విక్రయించే రైతులకు, చిరు వ్యాపారులకు ఎక్కడ చోటు దొరికితే అక్కడ కూర్చుని సరకులు విక్రయిస్తుంటారు. వారికి, కొనుగోలుదారులకు కనీసం తాగునీటి వసతి కూడా కల్పించలేదు. రాత్రి 8 గంటల వరకు వ్యాపారం జరిగే ఇక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. జిల్లా వ్యాప్తంగా సంతల నిర్వహణకు ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. పెబ్బేరులో మాత్రమే ప్రభుత్వ స్థలం నిర్వహిస్తున్నారు. మిగతా చోట్ల పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్యాక్రాంతమవుతున్నాయి. మండల కేంద్రాలు, పుర పాలికల్లో వారాంతపు సంతలకు ప్రాధాన్యం పెరిగి పోతున్నప్పటికీ ప్రత్యేకంగా స్థలం కేటాయించక వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తకోటలో పాతికేళ్ల కిందట స్థిరాస్తి వ్యాపారుల ప్లాట్లలో నిర్వహించడం మొదలెట్టారు. నేడు ఆ స్థలం ఇళ్ల మధ్య ఇరుకుగా మారినా నిర్వహణ సంత మాత్రం అక్కడే జరుగుతోంది. మదనాపురంలో రోడ్లపై సాగిస్తున్నారు. స్థలాల కేటాయింపు జరిగితే ఉపాధిహామీ పథకంలో సంతల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఉంది. ఇందులో భాగంగా పంచాయతీలు రూ.3 లక్షలు సమకూర్చితే ఉపాధి నిధులు రూ.7 లక్షలు జమచేసి మొత్తం 10 గదుల షెడ్లు నిర్మించుకోవచ్చు. రూ.5 లక్షలు సమకూర్చితే రూ.10 లక్షలు ఉపాధి హామీ నుంచి విడుదల చేసి 15 షెడ్లు నిర్మించే అవకాశం ఉంది. అధికారులు దృష్టి సారిస్తే ఇటు వ్యాపారులకు అటు వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది. పెబ్బేరు సంత ఆదాయం ఏడాదికి రూ.3 కోట్లు. ఇక్కడ కనీసం మరుగుదొడ్లు కూడా లేవు. కొత్తకోట సంత ఆదాయం రూ.10 లక్షలు వరకు ఉంటుంది. ప్రైవేటు వ్యక్తుల స్థలంలో నిర్వహిస్తుండటంతో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు లేవు. వనపర్తి ఆదాయం రూ.10 లక్షలు ఉంటుంది. ఎక్కడా ప్రత్యేక వసతులు లేవు. అమరచింతలో రోడ్డుపైనే సంత నిర్వహిస్తున్నారు. ఆత్మకూర్ సంత ఆదాయం రూ.3. లక్షలు ఉంటుంది. ఎలాంటి వసతులు కనిపించవు. మదనాపురంలో రోడ్లపైనే వ్యాపారం జరుగుతుంది. రూ.1.50 లక్షలు ఆదాయం సమకూరుతున్నా వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

# వంతెన నిర్మాణానికి 'కటాక్ష'మేదీ



వరంగల్: ములుగు జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లే రాదారి. రామప్పకు యునెస్కో గుర్తింపు దక్కడంతో దేశ విదేశాల పర్యాటకులు ఓరుగల్లు మీదుగా ఈ దారి గుండానే రావాలి. మేడారం జాతర వచ్చిందంటే లక్షలాది ప్రజలు రాకపోకలు సాగించే రాచబాటా ఇదే. పైగా ఇది 163వ జాతీయ రహదారి. దీనిపై ప్రయాణికుల సౌకర్యార్థం ఒక వంతెన నిర్మాణానికి మాత్రం పెద్దల కటాక్షం లభించడం లేదు. కటాక్షపూర్ శివారులో జాతీయ రహదారి గుండా నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. భారీ వర్షం కురిసినప్పుడు కొద్దిరోజుల పాటు రహదారి పక్కనే ఉన్న చెరువు మత్తడి ప్రవహించగానే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గతేడాది వరంగల్ జిల్లా ఆరెపల్లి శివారు నుంచి గుడెప్పాడ్ వరకు, నీరుకుళ్ల క్రాస్ నుంచి ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం వరకు కేంద్ర ప్రభుత్వం రూ.314 కోట్ల నిధులతో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా కటాక్షపూర్ వంతెన నిర్మాణా నికి మాత్రం మోక్షం కలగడం లేదు. కటాక్షపూర్ చెరువు వంతెన ముందుగా నిర్మించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు. వచ్చేది వానాకాలం, వర్షాలు మొదలయ్యాయంటే వరద రహదారిపై పోటెత్తుతుంది. ఇప్పటికే గుంతలమయంగా మారడంతో రహదారి పూర్తిగా దెబ్బతింది. గతేడాది ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండ నుంచి రోడ్డు మార్గంలో భద్రాచలం వెళ్లారు. ఈ క్రమంలో ఆత్మకూరు మండల కటాక్షపూర్ చెరువు వద్దకు రాగానే తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకోని త్వరలో పనులు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపనులు ఆరెపల్లి నుంచి గుడెప్పాడ్ వరకు, నీరుకుళ్ల క్రాస్ నుంచి గట్టమ్మ వరకు ప్రారంభించాం. కటాక్షపూర్ వంతెన పనులకు సబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.

# రామప్ప చెరువు.. కల్పతరువు



ములుగు:కాకతీయులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్మించిన రామప్ప సరస్సు ఉమ్మడి వరంగల్ జిల్లాకు కల్పతరువుగా మారింది. రిజర్వాయర్‌గా మారిన రామప్ప 2.912 టీఎంసీల సామర్థ్యంతో సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తోంది. గోదావరి జలాలను ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు తరలించేందుకు కేంద్రంగా మారింది. ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకే కాకుండా ఎగువ భాగంలోని నర్సంపేట సమీపంలోని పాకల సరస్సుకు, నల్లబెల్లి మండలం శివారులోని రంగాయచెరువుకు, గణపురం మండలంలోని వంగపెల్లి చెరువు, గణపసముద్రం చెరువులకు నీటిని అందిస్తోంది. మిషన్ భగీరథ పథకం ద్వారా ములుగు, వెంకటాపూర్ మండలాలతో పాటు గణపురం, గోవిందరావుపేట మండలాల్లోని కొన్ని గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీరుస్తోంది. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి పైపులైన్ల ద్వారా రామప్పకు నీటి పంపింగ్ కొనసాగుతోంది. కాకతీయుల గొలుసుకట్టు నిర్మాణంలో ఒకటైన రామప్ప సరస్సుకు ఒకప్పుడు కేవలం వర్షాలే నీటి వనరు. కొన్ని సంవత్సరాల క్రితం సరస్సు ఎండిపోయే దశకు కూడా వచ్చింది. పెద్ద చెరువు అయినప్పటికీ ఒక్క పంటకు మాత్రమే సాగునీరందించిన రోజులు ఉండేవి. కానీ మూడేళ్ల నుంచి నీటికి కొరత లేకుండా పోయింది. ఇకపై నుంచి నిరంతరం 20 అడుగులకు తగ్గకుండా నీటిమట్టం ఉండేందుకు నీటిపారుదలశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. రామప్ప సరస్సులో యాసంగి తైంబదీ సమయంలో 2,251 ఎంసీఎఫ్టీ(మిలియన్ క్యూబిక్ ఫీట్)ల నీటి నిల్వ ఉంది. దాంతో రామప్ప ఆయకట్టుకు అవసరమైన 1280 ఎంసీఎఫ్టీలతో పాటు మిషన్ భగీరథ, ఇతర లోటుపాట్లకై 239 ఎంసీఎఫ్టీలకు నీటి పారుదల శాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. రిజర్వాయర్ ఎగువ భాగంలోని నర్సంపేట పాకాల సరస్సుకు 1050 ఎంసీఎఫ్టీ, నల్లబెల్లి మండల శివారులోని రంగాయచెరువుకు ఫేజ్-3లోని ప్యాకేజీ 4 పైపులైను ద్వారా 200 ఎంసీఎఫ్టీ, భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని వంగపెల్లి చెరువు, గణపసముద్రాలకు సాగునీటి కోసం గ్రావిటీ కెనాల్ ద్వారా 100 ఎంసీఎఫ్టీల నీటిని అందించాల్సిందిగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు రామప్పలోకి 1084 ఎంసీఎఫ్టీ నీరు అవసరమని స్థానిక నీటిపారుదల శాఖ అధికారులు సమాచారం ఇవ్వడంతో ఈనెల 13న భీంఘన్‌పూర్ చెరువు నుంచి ఒకపైపు లైను ద్వారా గోదావరి జలాలను వదిలారు. దాంతో ఎగువ ప్రాంతాలకు నీటి తరలింపు ప్రక్రియ మొదలైంది. వచ్చిన నీరు వచ్చినట్లు పంపింగ్ జరిగినప్పటికీ రామప్పలో 10 ఇంచుల మేర నీటి మట్టం పెరిగింది.

# నిధులున్నా నిరుపయోగం!



సంగారెడ్డి :రెండేళ్లు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. చాలా చోట్ల రహదారులు, వంతెనలు శిథిలమయ్యాయి. ఆయా దారుల్లో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కడ గుంతలున్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాంటి రోడ్లను బాగు చేసేందుకు ఫ్లడ్ డ్యామేజ్ రిపేరింగ్(ఎఫ్‌డీఆర్) కింద రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబరులో భారీగా నిధులు మంజూరు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. క్షేత్ర స్థాయిలో ఆయా పనులు చేసేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపకపోవడం సమస్యగా మారింది. కొన్ని చోట్ల పనులు మధ్యలోనే నిలిచిపోగా.. మరికొన్నింటికి ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తికాలేదు. సంగారెడ్డి, అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, నర్సాపూర్(హత్నూర) నియోజకవర్గాల్లోని రహదారులు వానాకాలంలో కోతకు గురయ్యాయి. చాలా చోట్ల గుంతలు దర్శనమిస్తున్నాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో 43 రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం రూ.80.44 కోట్లు మంజూరు చేసింది. వీటితో పాటు వారధులు, కల్వర్టుల నిర్మాణాలకు నిధులిచ్చారు. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కేవలం 28 పనులకే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటికి అతీగతి లేదు. పంచాయతీరాజ్ విభాగంలోని పనులదీ ఇదే పరిస్థితి. రహదారులు, వారధుల పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదని సురేశ్(ఆర్‌అండ్‌బీ ఈఈ) జగదశ్వర్ (పీఆర్ ఈఈ) పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచామన్నారు. స్పందన లేకపోవడం సమస్యగా మారిందన్నారు. వారిని ఒప్పించి.. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కేవలం 28 పనులకే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటికి అతీగతి లేదు. పంచాయతీరాజ్ విభాగంలోని పనులదీ ఇదే పరిస్థితి. రహదారులు, వారధుల పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడంపనులు చేయించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. హత్నూర మండలం దౌల్తాబాద్ నుంచి చిట్కుల్ వరకు 4.05 కిలో మీటర్ల రహదారి బలోపేతానికి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. పలుమార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాలేదు. లి కంది మండలం కాశీపూర్ నుంచి దోభీపేట వరకు రోడ్డు పనులకు రూ. కోటి మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 10 సార్లు టెండర్లు పిలిచినా ప్రయోజనం లేదు. లి సదాశివపేట మండలం నిజాంపూర్‌లో రహదారిని బాగు చేయడానికి రూ.70 లక్షలు నిధులొచ్చినా.. పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. లి రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అయిదు వారధుల నిర్మాణానికి రూ.కోట్లలో నిధులు మంజూరయ్యాయి. మూడు వారధుల పనులకు టెండర్లు పిలిచారు. మరో రెండు పనులు చేపట్టడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఆయా పనులు చేపట్టేందుకు ప్రస్తుతం అనువైన కాలం. వానాకాలం నాటికి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.

# గొర్రెల పంపిణీపై స్పష్టత కరవు



సంగారెడ్డి టౌన్: అయినప్పటికీ మాంసం దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితి నుంచి ఎగుమతుల స్థాయికి చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇదే ఉద్దేశంతో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా జీవాల పెంపకందారులకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు వీలవుతోంది. జిల్లాలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న 30,896 మందికి గొర్రెలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. 2017-18 నుంచి పంపిణీ కొనసాగుతోంది. నిధుల లేమితో పంపిణీలో జాప్యం జరుగుతోంది. ఇప్పటివరకు 19,178 యూనిట్లు మాత్రమే గ్రౌండింగ్ చేశారు. ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటాయి. యూనిట్‌కు గతంలో రూ.1.25లక్షలు ఉండగా ఇటీవల రూ.50వేలు పెంచడంతో.. ఆ మొత్తం రూ.1.75 లక్షలకు చేరింది. యూనిట్ విలువ పెంపుతో ప్రభుత్వం 75శాతం.. అంటే రూ.1,31,250 రాయితీ కింద అందిస్తోంది. లబ్ధిదారుడు తన వాటా కింద డీడీ రూపంలో రూ.43,750 చెల్లించాల్సి ఉంటుంది. డీడీల విధానంలో మార్పులు చేశారు. లబ్ధిదారు బ్యాంకు ఖాతా నుంచే నేరుగా చెల్లింపుల విధానాన్ని మూడు నెలల కిందట తీసుకొచ్చారు. కొత్త విధానంలో 700 మంది లబ్ధిదారులు తమ వాటా కింద రూ.3.06కోట్లు చెల్లించారు. మూడు నెలలు దాటినా గొర్రెల పంపిణీ ఊసే లేదు. గొర్రెల యూనిట్ మంజూరైతే ఆర్థిక ఉన్నతికి బాటలు పడతాయన్న ఆశతో అప్పులు చేసి వాటాధనం చెల్లిస్తే గ్రౌండింగ్‌కు నిధులు విడుదల కాకపోవడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాటాధనం చెల్లించిన వారికి గొర్రెల పంపిణీ కోసం నిధుల విడుదల కావాల్సి ఉంది. నిధులు రాగానే గ్రౌండింగ్ ప్రక్రియకు చర్యలు తీసు కుంటాం. ఎవరు ముందు వాటాధనం చెల్లించారో వారికే ప్రాధాన్యం ఇస్తాం. అధికారుల బృందం, లబ్ధిదారుల ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు ప్రక్రియ ఉంటుంది.

# వడివడిగా..మహా ప్రస్థానం పనులు



బంజారాహిల్స్, : పంజాగుట్ట హిందూ శ్మశాన వాటికలో.. ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా ప్రస్థానం పనులు వడివడిగా సాగుతున్నాయి. రూ.3కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు మూడేళ్ల క్రితమే సుమారు 70శాతం పూర్తయ్యాయి. అయితే స్థానికంగా ధోబీఘాట్ బస్తీవాసుల అభ్యంతరాలు, రోడ్డు సమస్యలతో పనులు పూర్తి కాలేదు. ఇటీవలే అడ్డంకులు తొలగిపోవడంతో పదిరోజుల నుంచి పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.ఎంతో కాలంగా పనులు మహా ప్రస్థానంలో ముందుకు సాగడం లేదంటూ మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదులు అందడంతో ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. గత పదిహేనురోజులుగా పంజాగుట్టలో మహాప్రస్థానం నిర్మాణం పనులను తిరిగి ప్రారంభించారు.

ఆధునిక హంగులతో సిద్ధం: పంజాగుట్టలో ప్రస్తుతం ఉన్న హిందూ శ్మశాన వాటిక వెనక భాగంలో అత్యాధునిక హంగులతో ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నారు. నాలుగు దహనవాటికలో పాటు విద్యుత్ దహన వాటికను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు అస్థికలు భద్రపరిచే లాకర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. అంత్యక్రియలకు వచ్చేవారు కూర్చునేందుకు వీలుగా గ్యాలరీల నిర్మాణం చేపట్టారు. వీటితో పాటు బాత్‌రూమ్‌లు, స్నానాల గదులు, తాగునీటి వసతితో పాటు కెఫెటేరియాను ఏర్పాటు చేయనున్నారు. శ్మశానవాటికలో పచ్చదనం పెంచడంతో పాటు ఆకర్షణీయమైన పచ్చిక బయళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులన్నీ మార్చి నెలాఖరుకు పూర్తిచేసి మంత్రి కేటీఆర్‌తో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మార్చిలో పనులు పూర్తి చేస్తాం: పంజాగుట్ట శ్మశానవాటికలో అత్యాధునిక రీతిలో ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్మిస్తున్న మహా ప్రస్థానం పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. జీహెచ్‌ఎంసీ తరపున ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ధోబీఘాట్ బస్తీ వాసుల కోరిక మేరకు ప్రత్యామ్నాయంగా రోడ్డు ఏర్పాటు చేస్తున్నాం. దీంతో పాటు చిన్న చిన్న సివిల్ వర్క్స్ కూడా జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో త్వరలోనే పూర్తిచేస్తాం. మార్చి నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేస్తాం.

# కొత్త పథకాల కోసం సర్వే

విశాఖపట్టణం,: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పథకాలు అందుకునే లబ్ధిదారులపై కొత్త సర్వే ప్రారంభం కానుంది. ఇప్పటివరకు నిర్వహించిన సాధికారత సర్వే స్థానంలో దీనిని నిర్వహించనున్నారని సమాచారం. మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో దీనిని నిర్వహించనున్నట్లు సమాచారం. కొత్త సర్వే నిర్వహణపై సచివాయాల కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిసింది. పథకాలు అందుకుంటున్న వారిలో అనర్హులు ఎక్కువగా ఉన్నట్లు గతం నుంచి అధికారులు చెబుతున్నారు. ఆస్తులు ఉన్న వారు కూడా ఈ పథకంలో లబ్ది పొందుతున్నట్లు వారంటున్నారు. ఈ నేపథ్యంలోనే మొత్తం వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. లబ్ధిదారుల ఇళ్లకు కార్యదర్శులు, వాలంటీర్లు వెళ్లి వారి వివరాలు సమూలంగా సేకరించాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానంగా వారికున్న భూములు, దేనికైనా పన్నులు చెల్లిస్తున్నారా, వారు వినియోగిస్తున్న విద్యుత్ వివరాలు సేకరించనున్నారు. లబ్ధిదారుల ఇళ్లలో అద్దెకు ఎవరైనా ఉంటున్నారా, ఆ ఇళ్లలో ఎన్ని విద్యుత్ మీటర్లు వినియోగిస్తున్నారన్నది కూడా సేకరించనున్నట్లు తెలిసింది. ఒక వేళ ఒకటికన్నా ఎక్కువ మీటర్లు ఉన్న వాళ్లు, వాటిపై ధృవీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే తమ పరిధిలోని విద్యుత్ శాఖ ఏఇ వద్దకు వెళ్లి వాటిని తొలగించుకోవాల్సి ఉంటురది. ఇదే సమయంలో భూమి ఉరటే ఎరత ఉరది, అది సాగుభూమా, నివాస భూమా అన్నది చెప్పాల్సి ఉరటుంది. ఉన్నా పథకాల కోసం లేదని చెబితే ఆ విషయాన్ని యాప్‌లో పొందుపరిచి, లబ్దిదారుల వేలిముద్ర తీసుకుంటారు. ఇదే సమయంలో లేదని చెప్పిన వారికి భూమి ఉన్నట్లు తరువాత కాలంలో తేలితే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెబుతున్నారు. ఈ సర్వే నిర్వహణ బాధ్యతలను రెవెన్యూ, ప్రణాళిక, ఆర్థిక, ఐటి, గ్రామ, వార్డు సచివాలయాల శాఖలపై ఉంటుందని సమాచారం. ఈ సర్వే ప్రారంభమయ్యాక ఆయా శాఖల అధికారులు సమాచారాన్ని క్రోడీకరించి, నిజమైన లబ్దిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిసింది. ఈ సర్వేను వాస్తవంగా ఫిబ్రవరి నెల్లోనే ప్రారంభించాలని ఆలోచన చేసినప్పటికీ యాప్‌లో తలెత్తిన కొన్నిసాంకేతిక సమస్యల కారణంగా మార్చి, ఏప్రిల్ నెలలకు వాయిదా వేసినట్లు తెలిసింది.

## గుట్టలో బ్రహ్మోత్సవాలు

యాదాద్రి: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుబంధ అలయమైన పాతగుట్ట నారసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం స్వామి వారు హనుమంత వాహన సేవలో శ్రీరాముడిగా భక్తులకు దర్శనమి చ్చారు. స్వామివారి సేవనుపాతగుట్ట ఆలయ తిరువీధుల్లో ఉరేగించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎన్ గీత, ప్రధానార్చకులు మోహణాచార్య లు, ఆలయ అధికారులు భాస్కర్, రఘు పాల్గొన్నారు.

## గోపాల్ రావు పేట దుకాణదారులు గ్రామ పంచాయతీకి సహకరించాలి: సర్పంచ్ కర్ర సత్యప్రసన్న

రామడుగు: రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో దుకాణదారులు రోడ్డు పైన పెట్టిన వస్తువులను కార్యదర్శి బుర్ర ప్రసాద్ కారోబార్ శ్రీనివాస్ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డబుల్ రోడ్డు డ్రైనేజీ పై దుకాణదారులు వాడుకోవటం వలన రోడ్డు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి చాలా ఇబ్బంది కరంగా ఉన్నందున ప్రయాణికుల చాలా ఇబ్బంది పడుతున్నారు అని సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న అన్నారు.

# బీజేపీ నయా రాజకీయం

**అమరావతి:** బీజేపీ మత రాజకీయాలు అయిపోయింది. అందుకనే కుల రాజకీయాలు మొదలుపెట్టింది. మతం పేరుతో జనాలను రెచ్చగొట్టేందుకు ఎంత ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది. మత రాజకీయాలను పట్టుకుని ఊగలాడితే ఉపయోగం లేదని అర్ధమైపోయినట్లుంది. అందుకనే వెంటనే కుల రాజకీయాలకు కమలనాదులు షిఫ్టయిపోయారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్ కావాలని బీజేపీ చీఫ్ సోమువీర్రాజు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే కాపులకు కూడా 5 శాతం రిజర్వేషన్ ఎందుకివ్వకూడదంటు పెద్ద లా పాయింటే పట్టుకున్నారు. రిజర్వేషన్ల విషయంలో ముస్లింలను పరిగణలోకి తీసుకున్నపుడు కాపులను మాత్రం ఎందుకు తీసుకోకూడదంటు జగన్మోహన్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వానికి ముస్లింలపైన ఉన్న ప్రేమ కాపులపై ఎందుకు లేదంటు నిలదీశారు. వీర్రాజు వాలకం చూస్తుంటే వైసీపీ నుండి కాపులను దూరం చేయాలని పెద్ద ప్లానే వేసినట్లుంది. కాపులకు రిజర్వేషన్ అంశంపై తనకు ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలంటు అదేదో సినిమాలో డైలాగు చెప్పినట్లు వీర్రాజుడిమాండ్ చేశారు. సోము మరచిపోయిందేమంటే ముస్లింలు బీసీ క్యాటగిరిలోకి వచ్చినట్లు కాపులు రారు. బీసీ క్యాటగిరిలోకి వస్తారు కాబట్టే ముస్లింలకు రిజర్వేషన్ సాధ్యమైంది.మరి కాపులకు రిజర్వేషన్ పరిధిలోకి రారని వీర్రాజుకు తెలీదా కాపులకు రిజర్వేషన్ అని చంద్రబాబునాయుడు హడావుడి చేసిన విషయం



మరచిపోయినట్లున్నారు. చంద్రబాబు ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్ కల్పించటాన్ని సుప్రింకోర్టు కొట్టేసిన విషయం బహుశా వీర్రాజు మరచిపోయినట్లున్నారు. వీర్రా వ్యవహారం చూస్తుంటే కాపులకు రిజర్వేషన్ పేరుతో మళ్ళీ ఏదో అలజడి మొదలుపెడదా మని చూస్తున్నట్లే ఉంది. ముద్రగడ పద్మనాభం ఇలాంటి ఆందోళనలు చేస్తేనే తునిలో రత్నాచల్ రైలు తగలబడింది. కాపుల విషయంలో ముద్రగడకు ఎంతోకొంత కమిట్మెంట్ ఉంది కాబట్టే ఆమత్రమైనా ఆందోళనలు చేయగలిగారు. మరి వీర్రాజుకు అంత చిత్తశుద్ది ఉందా రిజర్వేషన్లను ఒకసారి కోర్టు కొట్టేసిన తర్వాత అసలు వీర్రాజు డిమాండు చెల్లుతుందా అని తెలుసుకోవాలి.


# రాజ్యాంగం మార్చాలనే డిమాండ్లో కేసీఆర్ కొత్త ట్విస్ట్

**హైదరాబాద్, :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలనే సంచలన డిమాండ్ ను తెలంగాణ సీఎం కేసీఆర్ చేయడం అనంతరం ఈ విషయంలో అనుకూల - ప్రతికూత వివిధ వర్గాల నుంచి దేశ వ్యాప్త చర్చ జరగడం తెలిసిన సంగతే. అయితే దీనిపై కేసీఆర్ మళ్లీ రియాక్టయ్యారు. దేశంలో ఉన్న దళితుల బాగోగుల కోసమే కొత్త రాజ్యాంగం రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలంగాణ సీఎం కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగం మార్చాలని తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న కామెంట్ల గురించి తాజాగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందిస్తూ దేశం బాగుపడాలంటే... అందరికీ సమాన హక్కుల కోసం రాజ్యాంగం మారాలని అభిప్రాయపడ్డారు. 77 శాతం దేశ సంపద 90 శాతం మంది దగ్గర ఉండాలనే కొత్త రాజ్యాంగం కోరుకుంటున్నానని పేర్కొన్నారు. దళితుల రిజర్వేషన్లు 19% పెంచడానికి ఃఅల కుల గణన కోసం దేశమంతా దళితబంధు పెట్టడం కోసం కొత్త రాజ్యాంగం కావాలంటున్నానని తెలిపారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కోసం కొత్త రాజ్యాంగం రాయాలని కేసీఆర్ అన్నారు.

ప్రస్తుతం రచ్చరచ్చగా మారిపోయిన హిజాబ్ వివాదంపైనా తెలంగాణ సీఎం కేసీఆర్ మరోమారు స్పందించారు.

హిజాబ్ వివాదంపై ప్రధానితో పాటు దేశం మొత్తం మౌనం వహిస్తోందని ఆరోపించా రు. దేశ యువత మధ్య ఎందుకు విద్వేషాలు రగులుస్తున్నారని నిలదీశారు. శాంతిభద్రతలు కోరుకుందామా ఘర్షణలు కర్ఫ్యూలు కోరుకుందామా అనేది యువత ఆలోచించుకోవాలన్నారు. అంత ర్యుద్ధం చెలరేగితే దేశం గతేంటని.. కర్ణాటక పరిస్థితిదేశవ్యాప్తంగా వస్తే పరిస్థితి ఏంటని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. శాంతి లేని చోట పెట్టుబడులు ఎవరు పెడతారని కేసీఆర్ మండిపడ్డారు. బీజేపీ విద్వేషపూరిత మత రాజకీయాల గురించి యువత ఆలోచించాలని సీఎం కేసీఆర్ సూచించారు.

# విశాఖ జిల్లాలో పిల్లలతో పాటు బావిలోకి దూకిన తల్లి




విశాఖ:డబ్బు విషయంలో నెలకొన్న వివాదం తీవ్ర విషాదాంతంగా మారింది. ఆర్థిక సమస్యలతో భార్యభర్తల మధ్య మొదలైన గొడవలో తీవ్ర మనస్తాపం చెందిన తల్లి.. తన ఇద్దరు పిల్లలతో సహా బావిలోకి దూకేసింది. ఈ ఘటన విశాఖ జిల్లాలో చోటుచేసుకుంది. విశాఖ జిల్లా రోలుగుంట మండలం జె.నాయుడుపాలేనికి చెందిన గడదాసు నాగరాజుకు.. అదే మండలం వడ్డిప గ్రామానికి చెందిన సాయితో ఆరేళ్ల క్రితం వివాహమమైంది. నాగరాజు ఆటో డ్రైవర్‌గా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి భాను (4), పృథ్వీ రాజ్ (2) జన్మించారు. ఆటో డ్రైవర్ కావడంతో అంతంమాత్రంగా వచ్చే


**ముందు పిల్లలను తోసి ఆ తర్వాత భయపడిన తల్లి**

**మెట్లు పట్టుకుని వేలాడిన తల్లి.. ఇద్దరు పిల్లలు మృతి**

ఆదాయంతో నిత్యం ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో భార్యా, భర్తల మధ్య తరచూ వాగ్వాదం జరుగుతుండేది. ఇటీవల బంగారం కొనే క్రమంలో భార్యభర్తల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణ వల్ల తన పిల్లలను తీసుకుని భార్య సాయి హడావిడిగా బయటకు వెళ్లిపోయింది. తిరిగి తనే వస్తుందని భావించిన నాగరాజు పట్టించుకోలేదు. అయితే సాయి తన పిల్లలైన భాను, పృథ్వీలను తీసుకుని సమీపంలో ఉండే బావి వద్దకు వెళ్లింది. ముందు పిల్లలను బావిలో పడేసి, తరువాత తనూ దూకేసింది. ఈ ఘటనలో చిన్నారులు మృతి చెందగా.. దూకిన తర్వాత భయపడ్డ తల్లి సాయి బావిలో మెట్టుపట్టుకుని వేలాడుతూ ఉండిపోయింది. ఉదయం అటుగా వస్తున్న మనుషుల శబ్ధం విని సాయి గట్టిగా కేకలు వేయడంతో వారంతా వచ్చి జరిగిన విషయాన్ని తెలుసుకుని అప్పటికే చనిపోయిన చిన్నారులతో పాటు తల్లిని బయటకు తీశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# ఆదిలాబాద్‌లో పర్యాటక రంగానికి పెద్దపీట

ఆదిలాబాద్: రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికి, ఎట్టకేలకు ఒక ప్రైవేట్ సంస్థ రూపొందించిన సవివర ప్రాజెక్టు నివేదికను సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)-ఉట్నూర్‌కు సమర్పించింది. కుంటాల జలపాతాలు, ఉట్నూర్ మండలంలోని చారిత్రాత్మక గిరిజన కోట, పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మిట్టే, సప్తగుండాల జలపాతాల వంటి ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ నివేదికను సమర్పించారు. పనుల అంచనా వ్యయం రూ.9 కోట్లు కాగా, ఈ ప్రదేశాలు రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుండి కూడా పర్యాటకులను ఆకర్షించగలవని సంబంధింత అధికారులు అంటున్నారు. ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (TCRTM), ట్రైబల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వింగ్ 2019లో మూడు పర్యాటక ప్రదేశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి నిధులు మంజూరు చేసింది. డీపీఆర్‌ని సిద్ధం చేయడానికి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఏజెన్సీని నియమించారు. అయితే నివేదిక తయారీలో జాప్యం చోటుచేసుకోవడంతో స్పాట్‌ల అభివృద్ధిపై ప్రభావం పడింది. ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి అంకిత్ మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితమే నివేదిక అందిందని తెలిపారు. గ్రాంట్ల సాయంతో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టడం ద్వారా స్పాట్‌లను గతంలో కంటే ఆకర్షణీయమైన ప్రాంతాలుగా మార్చేందుకు



చర్యలు తీసుకుంటున్నారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తాం. కోట మరియు జలపాతాలు రూపాంతరం చెందుతాయి. ప్రఖ్యాతి గాంచిన కుంటాల జలపాతం సందర్శకులకు వసతి కల్పించేందుకు కాటేజీలు నిర్మించేందుకు రూ.3.98 కోట్లు కేటాయించినట్లు, ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, జలపాతం చుట్టూ కంచె ఏర్పాటు చేయనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం వ్యూపాయింట్‌లను అభివృద్ధి చేయనున్నారు. సహజ అద్భుతం ఒక పూరకం పొందుతుంది. 18వ శతాబ్దంలో ఉట్నూర్ పట్టణంలో రాజ్ గోండ్ రాజు హనమంత రాయుడు నిర్మించిన అద్భుతమైన గిరిజన కోటను రూ.3.50 కోట్ల నిధులతో హైదరాబాద్ శిల్పారామం తరహాలో తీర్చిదిద్దనున్నారు. జాతి తెగల సంస్కృతి, సంప్రదాయాలను తెలిపే ఛాయాచిత్రాలు, పెయింటింగ్స్, సంగీత వాయిద్యాలు, ఓపెన్ థియేటర్, మ్యూజియం వంటివి ఏర్పాటు చేస్తారు. కోట మరమ్మతులు చేయబోతున్నారు.

# దేశంలో పుంజుకుంటున్న ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ..

దేశంలో ఇంటర్నెట్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతుంది. తక్కువ ధరకే టెక్నాలజీ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరు డిజిటల్ సేవలపై ఆధారపడుతున్నారు. ప్రభుత్వాలు సైతం పేపర్ వర్క్ నుంచి డిజిటల్ సేవలపై ఆధారపడుతుండడంతో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది. గతేడాది రెడ్ సీర్ అనే సంస్థ విడుల చేసిన నివేదిక ప్రకారం దేశంలో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ 50 శాతం వృద్ధితో ముందుకు సాగుతోందని తెలిపింది. ఇది ఇలాగే కొనసాగితే 2030 సంవత్సరం నాటికి వన్ ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. దీంతో రాను రాను డిజిటల్ ఇండియాగా మారే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలన్నీ ఇప్పుడు డిజిటల్ మయంలోకి వెళ్లాయి. కొన్ని ప్రాంతాలు మినహాయిస్తే దాదాపు గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థ తిష్ట వేసింది. ప్రతి ఒక్కరు డిజిటల్ సేవలపై ఆధారపడుతున్నారు. ఆన్ లైన్ షాపింగ్ మొదలు డిజిటల్ కంటెంట్ వినియోగం కోసం ఇంటర్నెట్ పైనే ఆధారపడుతున్నారు. మనీ ట్రాన్స్ ఫర్ సైతం డిజిటల్ వ్యవస్థపైనే ఆధారపడుతున్నారు. అయితే ఈ సేవలను వినియోగించుకునేందకు వినియోగదారులు హైస్పీడ్ ఇంటర్నెట్ ను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కాస్త ఎక్స్పెండేచ్ అటూ ఇటైనా వినియోగదారులు వెనుకడుగు వేయడం లేదు ఈ పరిణామ క్రమంలో డిజిటల్ రంగానికి ఆర్థికంగా ప్లస్ పాయింట్ అవుతోంది.



రెడ్ సీవర్ వ్యవస్థాపకుడు సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ అయితే ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థకు ఈ-టైలింగ్ ఈ-హెల్త్ ఫుడ్ టెక్ ఆన్ లైన్ మొబైలిటీ క్విక్ కామర్స్ వంటి రంగాలు వినియోగ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిని సృష్టించడానికి కారణమైందని అన్నారు. వినియోగదారులను మూడు విభాగాలుగా విభజించారు. వీరి అవసరాలు జీత భత్యాలు ఇంటర్నెట్ తో వీరికి ఎలాంటి సంబంధం ఉంది అనే విషయాన్ని పరిగణలోకి తీసుకున్నారు. ఇంటర్నెట్ తో వారిసమస్యను ఎలా పరిష్కరించవచ్చు.. వారి ఆర్థిక వృద్ధి ఎలా సాధిస్తుంది.. అనే విషయాలపై రెడ్ సీర్ నివేదికను విడుదల చేసింది. రెడ్ సీర్ సీఈవో అనిల్ వినియోగదారులను మూడు విభాగాలుగా ఇలావిభజించారు. మెట్రో పాలిటన్ ప్రాంతాల్లో నివసించే 80 నుంచి 100 మిలియన్ల జనాభా కలిగిన వాళ్లు 12 వేల డాలర్ల కంటే ఎక్కువ వార్షికఆదాయాన్ని పొందుతున్నారు. రెండవ విభాగంలో 100 నుంచి 200 మిలియన్ల జనాభా ఉన్న వీరు సంవత్సరానికి 5 వేల నుంచి 12 వేల డాలర్ల వరకు పొందుతున్నారు. ఇక మూడో విభానికి చెందిన 400నుంచి 500మిలియన్ల జనాభాకలిగిన గ్రామీ ణ ప్రాంతాలు టైర్-2 నగరాల వార్షిక ఆదాయం 5 వేల డాలర్లు గా నిర్ధారించారు. ఇలా వీరి సమస్యలను పరిష్కరించేందుకు ఇంటర్నె ట్ ఎంతో అవసరమని రెడ్ సీర్ తెలిపింది. నేటి కాలంలో ప్రతి పనిని డిజిటల్ వ్యవస్థతో ముడిపెడుతున్నారు. అయితే ఇందులో ఎన్నో సమస్యలు ఇమిడి ఉంటున్నారు. ఈ సమస్యలను పరిష్కించుకుంటూ పోతే డిజిటల్ రంగ ఆర్థిక వ్యవస్థ మరించి పుంజుకునే అవకాశం ఉందని రెడ్ సీర్ తన నివేదికలో ప్రస్తావించింది. ఇప్పటికే వీరంతా డిజిట్ వ్యవస్థపై ఆధారపడినా వీరి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వం సైతం డిజిటల్ వ్యవస్థను ప్రోత్సహించడంతో ఈ రంగం మరింతగా దూసుకెళ్లే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఇది సాధ్యమయ్యే పనేనా.. అని చర్చిస్తున్నారు. కానీ రానున్నరోజుల్లో ఈ వ్యవస్థలో మార్పులు జరిగి మరింతగా విస్తరిస్తుందని అంటున్నారు.

# 54 చైనా యాప్‌లపై నిషేధం..



న్యూఢిల్లీ: దేశ భద్రతకు సమస్య ఉన్న నేపథ్యంలో 54 చైనా యాప్‌లను నిషేధించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. నిషేధిత జాబితాలో స్వీట్ సెల్ఫీ హెడ్, బ్యూటీ కెమెరా-సెల్ఫీ కెమెరా, వివా వీడియో ఎడిటర్, టెన్‌సెంట్ జీవర్, ఒన్‌మోజీ ఎరినా, యాప్ లాక్, డ్యుయల్ స్పేస్ లైట్ యాప్‌లు ఉన్నట్లు తెలుస్తోంది.

గత ఏడాది జూన్‌లో చైనాకు చెందిన 59 మొబైల్ అప్లికేషన్లను బ్యాన్ చేసిన విషయం తెలిసిందే. వాటిల్లో పాపులర్ యాప్‌లైన టిక్, వీచాట్, హాలో కూడా ఉన్నాయి. జాతీయ భద్రతకు, సార్వభౌమాధికారినికి ముప్పు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2020 మేలో చైనాతో సరిహద్దు ఘర్షణ మొదలైన తర్వాత ఇప్పటి వరకు 300 యాప్‌లను నిషేధించారు. గాల్వాన్ ఘర్షణ తర్వాత ఆ ఏడాది జూన్‌లో తొలిసారి చైనీస్ యాప్‌లను బ్యాన్ చేశారు.


# వేదనలో శనగ రైతు...



ఒంగోలు:జిల్లాలో సాధారణంగా 1.60లక్షల ఎకరాల్లో శనగ సాగవ్వాలి. రబీలో వాతావరణ పరిస్థితులు అనుకూలించక విస్తీర్ణం తగ్గింది. నీటి ఆధారం తక్కువగా, కేవలం మంచుతో పండే పంట కావడంతో నవంబరు- ఫిబ్రవరి మధ్యలో రైతులంతా ఇదే పనిలో ఉన్నారు. ఈసారి పశ్చిమ ప్రకాశంలో కొంత ముందుగానే పంట వేశారు. తూర్పు ప్రకాశంలో నెల ఆలస్యంగా సాగు మొదలైంది. మాండౌస్ తుపాను దాటికి అనేక ప్రాంతాల్లో పంట దెబ్బతింది. తర్వాత తుప్పు, ఎండుతెగులు సోకి గింజ ముదరకుండానే పంట రంగుమారి ఎండిపోయింది. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 1,46,173 కాగా, ఈ ఏడాది 33,562 మంది రైతులు 90,415 ఎకరాల్లో పంట వేశారు. ఈ లెక్కన సుమారు 5,42,490 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. అత్యధికంగా నాగులుప్పలపాడు మండలంలో 12,730, మద్దిపాడు 7,134, ఒంగోలు 6,564, కొమరోలు 6083, టంగుటూరు పరిధిలో 6078 ఎకరాల్లో సాగు చేశారు. సాధారణంగా పంట బాగా పండితే ఎకరాకు 8నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ ఏడాది వర్షాలు, తెగుళ్ల వల్ల ఇందులో సగం కూడా రాదని అభిప్రాయపడుతున్నారు. 100 టన్నుల దిగుబడి వస్తుందని ఆశిస్తే 20 టన్నులు కూడా వచ్చే పరిస్థితి లేదని పొదిలి ప్రాంతానికి చెందిన ఓ రైతు వాపోయారు. సాగు ఖర్చులు ఏటికేడు పెరుగుతున్నా మద్దతు ధరలు మాత్రం పెరగడంలేదు. ఎకరా పొలంలో దుక్కి దున్ని విత్తనం వేసినందుకు రూ.4 వేలు, పోషకాలకు రూ.3 వేలు, విత్తనాల కొనుగోలుకు రూ.2500, నాలుగుదఫాలు పురుగు మందు పిచికారికి రూ.2500.. పంట కోత సమయంలో కూలీలు, నూర్పిడి యంత్రానికి కలిపి రూ.3500, ఇతర ఖర్చులు రూ.4వేలు అవుతున్నాయి. ఈ లెక్కన రూ.20 వేల పైచిలుకు పెట్టుబడి అవుతుంది. నాలుగు క్వింటాళ్ల దిగుబడి వస్తే పెట్టుబడి ఖర్చుమాత్రమే వస్తుంది. పది రోజుల నుంచి పంట నూర్పిడులు జరుగుతున్నా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో దళారులు క్వింటా రూ.4500కు అడుగుతున్నారు. ఇక ప్రభుత్వ నిబంధనలు సైతం వీరికి నిరాశ కలిగిస్తున్నాయి. ఈ పంట సాగు చేసిన ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి. పండిన గింజల్లో 18 కంటే తక్కువ తేమశాతం ఉండాలి. హమాలి ఖర్చులు రైతులే పెట్టుకోవాలి. పీఏసీఎస్‌ల పరిధిలో 200 బస్తాలు కొనుగోలు పూర్తయిన తర్వాత ఒంగోలు మార్క్‌ఫెడ్ కేంద్రానికి చేరుతాయి. ఆ తర్వాత 15 నుంచి 20 రోజుల్లో బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుంది. ఇవన్నీ తట్టుకోలేక కొందరు బయట అమ్మేస్తున్నారు. పంట దిగుబడిలేక, తగిన ధర లేక అప్పులే మిగులుతున్నాయని వాపోతున్నారు.

# భూసేకరణ కొలిక్కి వచ్చేనా

అమరావతి:ఏడాదిన్నర క్రితం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన జరిగిన కరకట్ట రోడ్డు విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. రోడ్డు వెడల్పు కోసం సేకరించాల్సిన భూములను ఇచ్చేందుకు రైతులు సుముఖంగా లేరు. పరిహారం విషయం ఇంకా కొలిక్కి రాకపోవడమే ఇందుకు కారణం. దీనిపై సీఆర్‌డీఏ అధికారులు, రైతులు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో సీఆర్‌డీఏ భూసేకరణ ద్వారా విస్తరణకు అవసరమైన భూములను తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ ప్రక్రియ కొలిక్కి వస్తేనే కీలకమైన ఈ రోడ్డు విస్తరణకు నోచుకుంటుంది. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, రాజధానిలోకి వెళ్లడానికి ఈ మార్గం కీలకం. ఒకే వరుస కావడంతో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రూ.150 కోట్లతో కొండవీటి వరద ఎత్తిపోతల పథకం నుంచి రాయపూడి వరకు 15.525 కి.మీ నిడివితో రెండు వరుసలుగా విస్తరించనున్నారు. అమరావతి స్మార్ట్ అండ్ సస్టెయినబుల్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ నిధులతో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టు కింద 10 మీటర్ల వెడల్పుతో రెండు వరుసల రహదారితో పాటు, ఇరువైపులా కాలిబాటలను కూడా నిర్మించాలన్నది ప్రణాళిక. పరిహారంపై ఏడాదిగా ఇరువర్గాల మధ్య జరుగుతున్న సంప్రదింపులు కొలిక్కి రావడం లేదు. పరిహారం పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అంతపెద్ద మొత్తం చెల్లించలేమని సీఆర్డీఏ అధికారులు తేల్చి చెప్పారు. గజానికి రూ.5 వేలుగా అధికారులు నిర్ణయించారు. విస్తరణ కోసం 31 మంది రైతులకు చెందిన 1.18 ఎకరాల భూమి అవసరం. 15 మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. వీరిలో ఎక్కువ మంది పక్కనే ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డుకు సంబంధించి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అదే సర్వే నెంబర్లలోని కొంత విస్తీర్ణం ఇప్పుడు విస్తరణకు అవసరం అవుతోంది. అవసరమైన విస్తీర్ణంలో ఇప్పటికే 8 సెంట్ల భూమిని ఇచ్చేందుకు రైతులు ముందుకొచ్చారు. దీనికి సంబంధించి వారికి రూ.19.71 లక్షల మేర పరిహారాన్ని సీఆర్డీఏ చెల్లించింది. ఇది పోగా తాడేపల్లి మండలం ఉండవల్లి, పెనుమాక



గ్రామ రెవెన్యూ పరిధిలో మిగిలిన 1.10 ఎకరాలను తీసుకునేందుకు అధికారులు ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ ప్రారంభించారు. అభ్యంతరాలు తెలిపేందుకు విధించిన గడువు కూడా ముగిసింది. ప్రస్తుతం వీటిని అధికారులు పరిశీలిస్తున్నారు. దీంతో పాటు అదనంగా తుళ్లూరు మండలం రాయపూడి, లింగాయపాలెం, వెంకటపాలెం, మందడం పరిధిలో 74 సెంట్ల భూమిని సేకరించేందుకు సీఆర్డీఏ అధికారులు ప్రతిపాదనలు రూపొందించి గుంటూరు జిల్లా కలెక్టర్‌కు పంపించారు. అక్కడి నుంచి అనుమతి రాగానే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. రెండు విడతల్లో మొత్తం 1.92 ఎకరాలను సేకరించనున్నారు. కొండవీటి వాగు నుంచి మంతెన సత్యనారాయణ ఆశ్రమం వరకు ఉన్న 5 కి.మీ మార్గం వీఐపీల రాకపోకల దృష్ట్యా కీలకంగా జలవనరుల శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో తొలుత పనులు చేపట్టాలని గుత్త సంస్థకు సూచించారు. ఈ నిడివిలో కేవలం 1.6 కి.మీ విస్తీర్ణంలోనే వివాదాలు లేని భూమి సీఆర్డీఏ ఆధీనంలో ఉంది. మిగిలిన ప్రాంతంలో భూముల్ని ఇంకా సేకరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించలేని పరిస్థితి. ప్రస్తుతం సిద్ధంగా ఉన్న భూముల్లోనే పనులు అరకొరగా సాగుతున్నాయి.

# అసలే కరవు.. ఆపై లీకేజీల దరువు



కంభం: కంభం చెరువు నుంచి నిత్యం సుమారు 25 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. దీనికి ఉండే మూడు తూముల నుంచి నీరు లీకవుతున్నాయి. చిన్న కంభం, పెద్దకంభం తూముల నుంచే అధికంగా వెళ్తోంది. దాంట్లో నీరు నిలిచి ఉంటే సుమారు మూడు మండలాల్లో పదుల సంఖ్యలో గ్రామాల్లో భూగర్భ జలమట్టం పుష్కలంగా ఉంటుంది. నీరంతా లీకేజీలతో వృథా అయితే ఈ గ్రామాల వారికి ఇబ్బందులు తప్పవు. చెరువు నీటి నిల్వ సామర్థ్యం 2.97 టీఎంసీలు. 22 అడుగులు. ప్రస్తుతం 15 అడుగుల కంటే తక్కువగానే నీరు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. తూముల లీకేజీ, కాలువల ద్వారా చాలా వరకు వృథా అవుతోంది. చీతిరాల కతువ ద్వారా గుండ్లకమ్మలోకి జలం వృథాగా పోతోంది. తురిమెళ్ల చెరువు తప్పెటవాని చెరువు మరమ్మతు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వాటి తూములు సక్రమంగా లేవు. రూ. 2.41 కోట్ల పనులు ప్రారంభించారు. కొన్ని పనులు చేశారు. చాలా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. రివిట్‌మెంట్, తూములు, గుండ్లకమ్మ వాగు నుంచి చెరువుకు నీరు వచ్చే కాలువ, తూము నుంచి పొలాలకు వెళ్లే కాలువలు, అలుగు వద్ద పనులు అసంపూర్తిగా చేశారు. ముఖ్యంగా తూములు గడ్డలు సరిగా లేవు. వాటి నుంచి నీరు విడుదల చేసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచిపోయింది. అరకొరగా చేసి ఆపేయడంతో అన్నదాతలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీని పరిధిలో సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఉంది. బేస్తవారపేట మండలంలోని పూసలపాడు, మోక్షగుండం చెరువులు తెగిపోయి ఉన్నాయి. వాటిని బాగు చేయాల్సి ఉంది. చెరువులను బాగు చేసేందుకు వేసవి అనుకూలం. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీలు అరికట్టి, తటాకాలను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కంభం చెరువు నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. లీకేజీలు ఎప్పటి నుంచో ఉన్నాయి. లీకేజీల నీటినే నక్కలగండి, చిన్నకంభం తూము కాలువల ద్వారా ప్రస్తుతం సాగు చేసుకుంటున్న రైతులకు సరఫరా చేస్తున్నాం. తురిమెళ్ల చెరువుకు కొన్ని మరమ్మతులు చేయాల్సి ఉంది. గుత్తేదారుతో మాట్లాడుతున్నాం. తప్పకుండా చెరువు తూములు, కాలువలు తదితర పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.

# నీటి నిర్వహణలో ప్రణాళిక లోపం..!



అమరావతి:గుంటూరు నగరంలో 2030 నాటికి పెరిగే జనాభా నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేసిన తాగు నీటి పథకాలు చతికిలపడ్డాయి. ప్రస్తుత జనాభా అవసరాలకు సరిపడా నీళ్లు ఇవ్వలేక అవి కుయ్యోమొర్రో అంటున్నాయి. ఈ దుస్థితిలో మంచి నీటి పథకాలు ఉండడంపై విస్మయం వ్యక్తమవుతోంది. సుమారు రూ.400 కోట్లు వెచ్చించి నగరంలో తాగు నీటి నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చడానికి 17 కొత్త రిజర్వాయర్లు, సంపులు నిర్మించారు. పాత పైపులైన్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ నీటి నిర్వహణ వ్యవస్థ గాడిన పడలేదు. అస్తవ్యస్తంగా మారింది. నిత్యం 200 ఎంఎల్‌డీ నీళ్లు ఇచ్చేలా తాగు నీటి వ్యవస్థను బలోపేతం చేసినా నీటి నిర్వహణలో ప్రణాళిక లోపించింది. ఇంజినీరింగ్ విభాగం అధికారుల మధ్య సమన్వయం కొరవడింది. అసలు ఏ ప్రాంతానికి ఎన్ని నీళ్లు వెళ్తున్నాయి ఏ ప్రాంతాలకు వెళ్లడం లేదో లెక్కించే వ్యవస్థ కూడా లేదు. తక్కెళ్లపాడు నుంచి 150 ఎంఎల్‌డీ, సంగంజాగర్లమూడి ప్లాంటు నుంచి 25 ఎంఎల్‌డీ నీళ్లు ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం 120 ఎంఎల్‌డీకి మించి నీళ్లు రావడం లేదు. దీన్ని బట్టి ఎంత లోటు ఉందో అర్థమవుతోంది. లక్ష్మీపురం నుంచి సంజీవయ్యనగర్ రైల్వే గేటు దాకా తలపెట్టిన నూతన తాగునీటి పైపులైన్ అనుసంధానం పనులు పూర్తి చేసి కొత్త తాగునీటి లైన్ నుంచి నీళ్లు ఇస్తామన్నారు. సంగంజాగర్లమూడి ప్లాంటులో ఏర్పడిన లీకులకు మరమ్మతులు పూర్తి చేసి శుక్రవారం నాటికి నగరంలో కొన్ని ప్రాంతాలకు పూర్తిగా, మరికొన్ని ప్రాంతాలకు పాక్షికంగా నీళు అందిస్తామని' చెప్పి బుధవారం నుంచి నీటి సరఫరాను బంద్ చేశారు. శుక్రవారం రాత్రి వరకు కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీళ్లు వచ్చాయి. ఇక నగర శివారు గోరంట్ల, రెడ్డిపాలెం ప్రాంతాలకు వారం కాదు కదా పది రోజులకు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని ఇంజినీరింగ్ వర్గాలు అంటున్నాయి. సంగంజాగర్లమూడి ప్లాంటులో పైపుల మరమ్మతులు చేయడానికి శుక్రవారం తెల్లవారుజాము 4గంటల నుంచి నీళ్లు బయటకు పంపే ప్రక్రియ నాలుగు ఇంజిన్లతో చేపట్టారు. నీళు మాత్రం ప్లాంటులో తగ్గలేదు. అక్కడి నుంచి నగరానికి 20 కి.మీ మేర పైపులైన్లు ఉండడంతో వాటిలో నీళ్లు మొత్తాన్ని తీసేయడానికి కనీసం రెండు, మూడు రోజులైనా పడుతుంది. దీంతో సంగంజాగర్లమూడి నుంచి నీళ్లు చేరాల్సిన ట్యాంకుల పరిధిలోని ప్రజలకు రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా పూర్తి స్థాయిలో నీళ్లు అందకపోవచ్చని, కొన్ని ప్రాంతాలకే వస్తాయని చెబుతున్నారు. జాగర్లమూడి ప్లాంటు నుంచి నీళ్లు బయటకు పంపడం వల్ల పరిసర ప్రాంతాల్లోని మిర్చి, పత్తి పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే దశాబ్దానికి సరిపడా నీటి సరఫరా సంగతి అటుంచితే ప్రస్తుతం జనాభా అవసరాలకే నీళ్లు ఇవ్వలేని దుస్థితి నెలకొనడంపై ప్రజాప్రతినిధులు సైతం నగరపాలక తీరుపై రుసరుసలాడుతున్నారు. నగరంలో అనేక ట్యాంకులు నిర్మించినా నీళు ఇవ్వలేకపోవడానికి కారణం ఏమిటి ఉండవల్లి నుంచి పంపింగ్ చేసి నగరానికి నీళ్లు వచ్చేలా చేయడానికి గతంలోనే ఉండవల్లి నుంచి నగరానికి 35 కి.మీ వ్యవధిలో లైన్లు ఏర్పాటు చేశారు. అయినా నీళ్లు అందడం లేదంటే యంత్రాంగానికి ప్రణాళిక లోపించడమేనన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కౌన్సిల్, ఉన్నతాధికారులు నీటి నిర్వహణ వ్యవస్థను గాడిలో పెట్టడంపై దృష్టి సారించాల్సి ఉంది.

# వైద్య పరీక్షలకు ఏడాదికి రూ.కోటి ఖర్చా




గుంటూరు :సర్వజనాసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులకు వ్యాధి నిర్ధారణకు అవసరమైన వైద్య పరీక్షల కోసం ప్రైవేటు ప్రయోగశాలలపై ఎక్కువగా ఆధారపడటంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇందుకోసం ఏడాదికి సుమారు రూ.కోటి ఖర్చు చేయడం పట్ల పలువురు వైద్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగునేందుకు ఏమాత్రం ప్రయత్నాలు చేయడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వజనాసుపత్రి ప్రయోగశాలల్లోనే అన్ని రకాల పరీక్షలు సత్వరమే జరిగేవిధంగా చూడాలని పలువురు సూచిస్తున్నారు. సర్వజనాసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలున్నాయి. ఏ ప్రైవేటు ప్రయోగశాలలోనూ లేనివిధంగా ఎంతో అనుభవం, నైపుణ్యవంతమైన నిపుణులు అందుబాటులో ఉన్నారు. అరుదైన వ్యాధులను గుర్తించిన వైద్యులూ ఉన్నారు. వారి పర్యవేక్షణలో సాంకేతిక సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహిస్తుంటారు. పరీక్షల అనంతరం నివేదికలు ఇస్తుంటారు. వీటి ఆధారంగా రోగులకు వైద్యులు చికిత్స అందిస్తుంటారు. అంతేగాకుండా కొన్ని కార్పొరేట్, ప్రైవేటు నర్సింగ్‌హోంల్లో చేరిన రోగుల నుంచి రక్త నమూనాలు సేకరించి గుంటూరు వైద్య కళాశాల(జీఎంసీ)లోని ల్యాబ్‌లలో రుసుం చెల్లించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఇక్కడ నిర్వహించే పరీక్షలపై అంత నమ్మకం ఉంటుంది. జీఎంసీలో పని చేసే వైద్యుల పర్యవేక్షణలోనే సర్వజనాసుపత్రిలోని ప్రయోగశాలల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతుండటం గమనార్హం. కొందరి వైద్యుల సూచన మరోలా ఉంది. గైనిక్ విభాగానికి ఎదురుగానే 24 గంటలూ పనిచేసే ప్రయోగశాల ఉంది. అక్కడ సాంకేతిక సిబ్బంది అందుబాటులో ఉంటారు. గర్భిణులకు అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల రసాయనాలు అన్ని వేళలా అందుబాటులో ఉంచితే ప్రైవేట్ ప్రయోగశాలలు ఇచ్చే సమయం కంటే ముందుగానే తాము నివేదికలు ఇవ్వగలమని హామీ ఇస్తున్నారు. తాము ఇచ్చే ఫలితాలు కచ్చితంగా ఉంటాయని భరోసా ఇస్తున్నారు.

ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందే రోగులతో పాటు ప్రసూతి విభాగానికి వచ్చే గర్భిణులకు అవసరమైన పరీక్షల కోసం బయటి ల్యాబ్‌లకు ఏడాదికి సుమారు రూ.కోటి ఖర్చు చేసే కన్నా, ఆ నిధులను ఆస్పత్రిలో ఉన్న ప్రయోగశాలలకు కేటాయిస్తే పూర్తి స్థాయిలో వాటిని బలోపేతం చేయవచ్చని సూచిస్తున్నారు. అత్యంత అరుదైన వైద్య పరీక్షలు అవసరమైతే వాటిని బయటికి పంపించి చేయించుకుంటే ఎవరికీ అభ్యంతరం ఉండదని తెలుపుతున్నారు. దీనిపై సూపరింటెండెంట్ ప్రభావతి మాట్లాడుతూ జీజీహెచ్‌లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయలేని సమయంలో రోగులు ఇబ్బంది పడకుండా ఉచితంగానే ప్రైవేటు ప్రయోగశాలలో చేయిస్తున్నామని తెలిపారు. రసాయనాలు కొనేందుకు బడ్జెట్ కావాలని ఉన్నతాధికారులకు ఇప్పటికే లేఖ రాసినట్లు వివరించారు.

## ఏడాదిన్నరగా అందని మెటీరియల్ కాంపొనెంట్ నిధులు

# అప్పులకు వడ్డీ కట్టలేకపోతున్న అన్నదాతలు

చిత్తూరు: ఏటా పెరుగుతున్న పెట్టుబడులు.. తగ్గుతున్న దిగుబడులతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతోంది.. దీనికితోడు అకస్మాత్తుగా ప్రకృతి విపత్తులు సంభవిస్తుండటం, ఆయా ఉత్పత్తుల ధరలు తగ్గిపోతుండటంతో అన్నదాతలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. తర్వాతి తరాలు వ్యవసాయం చేయడానికే ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో పండ్లు/ పూల తోటల సాగు వైపు కొందరినైనా మళ్లించేందుకు కేంద్ర ప్రభు త్వం కృషి చేస్తోంది.. ఇందుకోసం ఉపాధి పథకం ద్వారా మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు ఇస్తోంది. ఏడాదిన్నరగా ఈ డబ్బులు అందకపోవడంతో రైతులు డీలా పడిపోతున్నారు.. సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని కోరుతున్నారు. మూడేళ్లు మినహా చిత్తూరు జిల్లాలో ఎప్పుడూ కరవు ఛాయలే కనిపించాయి. వరి, చెరకు తదితర పంటలకు నీరు ఎక్కువ అవసరం కావడంతో కొన్ని దశాబ్దాల కిందటే ఇక్కడి రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇటువంటి సన్న, చిన్నకారు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మామిడి, జీడిమామిడి, బత్తాయి, నాటు జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, చింత, గులాబీ, మల్లె, మునగ తదితర ఉద్యాన పంటలకు ఆర్థిక సాయం అందిస్తోంది. ఆయా పంటల వ్యవధిని బట్టి రెండు/ మూడు/ నాలుగేళ్లకు కలిపి ఎకరాకు రూ.88వేలు– రూ.2.48 లక్షల వరకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు ఇస్తున్నారు. ఎరువులు, నీళ్లు, కూలి ధరలు గణనీయంగా పెరిగిన తరుణంలో రైతులు ఇంతకు రెట్టింపుగా ఖర్చు చేస్తున్నా.. కేంద్రం నామమాత్రంగా నిధులు ఇస్తోంది. అదైనా ఇస్తే అన్నదాతలకు కాస్తయినా ఉపశమనం ఉంటుందని కేంద్రం భావన. ఈమేరకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేస్తున్నా ఇక్కడ మాత్రం ఏడాదిన్నరగా అన్నదాతలకు చెల్లింపులు జరగడం లేదు. జిల్లాలోని రైతులకు ప్రభుత్వం నుంచి రూ.7 కోట్ల మేర మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రావాల్సి ఉంది. మరోవైపు పంటలు కాపాడుకోవడానికి అందినకాడికి అప్పులు చేస్తున్నారు. చీడపీడలు సోకడం, గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో నష్టాలపాలవుతున్నారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితిలో ఉన్నారు. నిధుల గురించి సిబ్బందిని అడిగితే



రేపుమాపంటూ సమాధానమిస్తున్నారే తప్ప ఖాతాలకు జమ చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టీబీ రోగులకు జమకాని ప్రభుత్వ సాయం



అమరావతి:క్షయ(టీబీ) వ్యాధిగ్రస్థులకు కోర్సు పూర్తయి మూడు, నాలుగు నెలలు గడిచినా బాధ్యులైన వారికి పోషకాహార రుసుములు అందలేదు. నెలకు రూ.500 చొప్పున ఆరు నెలలకు రూ.3వేలు బాధిత రోగులకు అందజేయాలి. అయితే ఒక్క నెల కూడా డబ్బులు చెల్లించలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద రోగులు కోర్సు వాడే సమయంలో పౌష్టికాహారం కొనుగోలుకు చేతిలో చిల్లిగవ్వలేక అవస్థలు పడుతున్నారు. క్షయ నిర్ధారణ అయిన రోగులకు ఆరు నెలల కోర్సు వాడిస్తారు. ప్రధానంగా దగ్గు, ఆయాసం వంటి సమస్యలతో బాధపడుతూ బాధిత రోగులు బరువు కోల్పోతారు. మూడు వారాలకు పైగా దగ్గు వస్తుంటే వారికి రక్త పరీక్షలు చేసి టీబీ ఉందా లేదా అనేది నిర్ధారిస్తారు. దీనికి జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదు. కేవలం ఆరు నెలలు వాడాక కూడా తగ్గముఖం పట్టకపోతే మరికొన్ని నెలలు వాడిస్తారు. ఆ తర్వాత అదుపులోకి వచ్చాక మరోసారి పరీక్షలు చేసి నెగిటివ్ వస్తే మందులు వాడొద్దని సూచిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల మూడు జిల్లాల్లో కలిపి 15,700 మందికి టీబీ నిర్ధారణ అయింది. ఉమ్మడి గుంటూరులో రెండు, మూడేళ్ల క్రితం క్షయ ఉండి ఆ తర్వాత కోర్సు వాడిన వారిలో అది తగ్గుముఖం పట్టినా ఇప్పటికీ వారికి రూ.3వేలు పౌష్టికాహారం రూపంలో జమ కాలేదని సంబంధిత బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. 'బాధ్యులైన వ్యాధిగ్రస్థులకు ఈ రుసుములు నేరుగా బ్యాంకుల నుంచి వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయి. మార్చి నెలాఖరుతో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 40 శాతం బడ్జెట్ మాత్రమే విడుదల చేశారు. ఆ మొత్తాన్ని ఇటీవల బ్యాంకులకు పంపి అవి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయాలని జాబితాలను పంపారు. ఈ నెల మొదటి వారంలో రూ.77లక్షల నిధులు రాగా ఆ మొత్తాన్ని 7వేల మందికి పైగా రోగులకు జమ చేయాలని బ్యాంకులకు వివరాలు అందజేశాం. త్వరలోనే వారి ఖాతాలకు జమవుతాయి. ఇంకా 8వేల మందికి పైగా రోగులకు ఈ రుసుములు అందాల్సి ఉంది. బడ్జెట్ రాగానే వారికి జమ చేస్తామని' జిల్లా క్షయ నియంత్రణ అధికారులు తెలిపారు. క్షయను పారదోలాలి అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం సైతం మందులతో పాటు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఆర్థిక సాయం చేస్తోంది.

## శనగల కొనుగోలులో అక్రమాలు నివారించాలి

కడప అర్బన్:రబీ సీజన్‌లో పండిన శనగలు, మిను ములను మార్క్ ఫెడ్ డిసిఎంఎస్ ద్వారా 21 కేంద్రాలలో కొనుగోలు చేస్తున్నారని, అందులో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకుం టున్నాయని, వెంటనే నివారించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరిరెడ్డి పేర్కొన్నారు.ైతు సం ఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మా ట్లాడారు. లేబర్ చార్జీ రూ.60 కాకుండా, అదనంగా క్వింటాకు రూ.100 వసూలు చేస్తున్నారని తెలిపారు. ఆర్‌బికెటలలో రైతుల పేర్లు నమోదు చేయి ంచుకోవాలని అక్కడే కొనుగోలు చేస్తామని చెప్పిన అధికారులు ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. మార్కెట్ యార్డులలో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అక్కడ దళారులు అదనంగా క్వింటాకు రూ.100 తీసుకుంటున్నారని, తద్వారా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. నాసిరకం శనగలని, తేమ శాతం, నల్ల గిం జలని, తరుగు పేరుతో క్వింటాకు రూ.100 దళారులు వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే వసూలు చేస్తున్నామని చెప్తున్నారని పేర్కొన్నారు.